సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/
www.twitter.com /leaderramanamurthy/

శనివారం • 19 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 175 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

మేరునగధీరుడు...

తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వర్ధంతి





ప్రవీణుడు కదిలాడు

విశాఖ కలెక్టర్‌కు బదిలి • గంటాకు కుడి భుజం విరిగింది

ఏళ్ల తరబడి ఇక్కడే తిష్ట • టీడీపీ కార్యకర్తగా ముద్ర

(ప్రత్యేక ప్రతినిధి)

ఐఎఎస్ అధికారి ఎవరైనా గట్టిగా మూడేళ్లు ఒకే స్టేషన్‌లో పనిచేస్తే అది గొప్ప. కానీ దానికి భిన్నంగా రెట్టింపు కాలం విశాఖనే సొంత ఇలాకాగా చేసుకుని పనిచేసిన అధికారి ఎవరైనా ఉన్నారా అంటే అది కచ్చితంగా బదిలీపై వెళ్తున్న విశాఖ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కే దక్కుతుంది. ఆయన ఇక్కడకు జాయింట్ కలెక్టర్‌గా వచ్చారు. ఆ తరువాత జీవీఎంసీ కమిషనర్‌గా పనిచేశారు. అక్కడ నుంచి ఇదే జిల్లాకు కలెక్టర్‌గా కూడా పనిచేశారు. ఈ మొత్తం పదవీకాలంలో ఆయన అధికార పార్టీకి బద్దుడుగా ఉంటూ రాముడు మంచి బాలుడి మాదిరిగా మార్కులు సంపాదించారు. ముఖ్యంగా, విశాఖ జిల్లాలో మంత్రి గంటాతో ఆయన సాన్నిహిత్యంపై ఎన్ని విమర్శలు వచ్చినా లెక్కచేయలేదు. మంత్రి గారి కనుసన్నల్లో పనిచేయ డానికే ఇష్టపడేవారంటారు. గంటా కాంగ్రెస్‌లో మంత్రిగా ఉన్నప్పటి నుంచి ఏర్పడిన ఈ స్నేహబంధం అలాగే ఇంతవరకూ కొనసాగింది. జిల్లాలో మరో సీనియర్ మంత్రి అయ్యన్నపాత్రుడు ఉన్నా కూడా గంటాకే ఓటు వేసి మరీ వివాదాలు కోరి తెచ్చుకున్నారు. ఓ దశలో టీడీపీలోని ఓ వర్గం ఎమ్మెల్యేలు సైతం కలెక్టర్ పోకడల పట్ల తన ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అయినా మంత్రి గారి మాట అంటేనే వేదం అన్నట్లుగా ఆయన పాలన సాగించారు. ప్రవీణ్‌కుమార్ కలెక్టర్‌గా కంటే టీడీపీ పార్టీ నాయకునిగానే వ్యవహరించారన్న విమర్శలూ బాగా ఎక్కువగా వినిపించాయి. విశాఖలో రెండేళ్ల క్రితం పెద్ద ఎత్తున భూ కుంభకోణం జరిగితే ఆ విషయంలో జిల్లా పెద్దగా కఠినంగా



కొత్త కలెక్టర్ భాస్కర్

వ్యవహరించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీకి మద్దతుగా నిలిచి అక్రమార్కులు భూ దందా చేస్తున్నా చోద్యం చూశారని విమర్శలు వచ్చాయి. ఇక, మెడిటెక్ భూ కుంభకోణం మిగతా 2లో

19న లోక్‌నాయక్ ఫౌండేషన్ వార్షికోత్సవం

హాజరుకానున్న న్యాయమూర్తులు
మంగాదేవి, వంశీ రామరాజులకు అవార్డుల ప్రదానం
అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వెల్లడి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: లోక్‌నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీరామారావు వర్ధంతి సందర్భంగా గత 15 సంవత్సరాల నుంచి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని లోక్‌నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. శుక్రవారం లోక్‌నాయక్ ఫౌండేషన్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్షికోత్సవం సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్, స్వర్గీయ హరివంశరాయ్ బచ్చన్‌ల జ్ఞాపకార్థం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి జీవన సాఫల్యపురస్కారంతో పాటు 150,000 నగదు బహుమతులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సంఘసేవకులు ఎన్



మంగాదేవి, వంశీ రామరాజులకు ఒకొక్కరికి యాభైవేల నగదు పురస్కారం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి మిగతా 2లో




మోక్షం కలిగింది

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తి చేసిన అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ఏళ్ల తరబడి వేసిన ముసుగు ఎట్టకేలకు తొలగించే సుముహూర్తం రానుంది. నగరంలోని రైల్వే న్యూకాలనీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని దాదాపుగా మూడున్నరేళ్ల క్రితం ఏర్పాటుచేశారు. అయితే, ఈ విగ్రహం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబును కానీ, ఆయన కుమారుడు, మంత్రి లోకేష్‌ను కానీ పిలిచి ఘనంగా చేయాలనుకున్నారు. పలుమార్లు ఈ విషయమై సీఎంతో మాట్లాడినా అనుకోని అవాంతరాల వల్ల కుదరడంలేదు. దాంతో, విగ్రహావిష్కరణ అలాగే నిలిచిపోయింది. ఈ మధ్యలో ఎన్నో జయంతులు, వర్ధంతులు వస్తూనే ఉన్నాయి. అన్నగారి విగ్రహం మాత్రం లోకాన వెలుగు చూడలేకపోతోంది. ఈ నేపధ్యంలో లీడర్ దిన పత్రిక మన్నించు అన్నా పేరిట ఈ విషయాన్ని బయటపెట్టింది. దానికి ప్రతి స్పందన బాగానే లభించింది. ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా అన్న నందమూరి విగ్రహానికి ఘనంగా ప్రారంభోత్సవం జరిపించాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఏపీ మిగతా 2లో

ఓ వరవరరావు.. ఓ ఆనంద్ తెల్తుంబే !

(ప్రత్యేక ప్రతినిధి)



సమాజం కోసం బతికితే, నీతి నిజాయితీలను నమ్మితే, మేధస్సును పదిమందికి పంచితే అంతేనా. అలాగే ముద్ర వేస్తారా, నాగరీక ప్రపం చంలో ఇలాగ జీవించాలి అని చైతన్యపరిస్తే, మానవీయ విలు వలపై అవగాహన కల్పిస్తే అదే దెబ్బ తీస్తారా.. ఇదే ఇపుడు మేధావుల గొంతు నుంచి వినిపిస్తున్న వేదన. రోదన. అర్బన్ మావోయిజం. వినడానికి కొత్తగా ఉన్నా విషయం పాతదే. అందులోని విషం కూడా చాలా చాలా పాతదే. తమకు నచ్చని వారికి ఆ బ్రాండ్ తగిలించి కటకటాల వెనక్కు సులువుగా నెట్టేయడమన్నమాట. ఎలుగెత్తిన గళాన్ని అణచేందుకు ఉపయోగించుకునే అతి ముఖ్యమైన ఆయుధమన్నమాట. అర్బన్ మావోయిస్ట్ పదానికి మాత్రం ప్రభువుల డిక్షనరీలోనే అర్థం వెతుక్కోవాలి. ఆ అర్థం ఎపుడూ ఒకేలా ఉండదు కూడా. బుర్రకు ఏది తోస్తే అప్పటికలా అర్థాలు, పరమార్థాలూ మారిపోతూంటాయి. నాకు నచ్చలేదంతే అంటూ నియంతలా పదఘట్టనల మధ్యన తొక్కిపాతరేసేందుకు వాడుకునే పదునైన కత్తి లాంటిది ఈ పదం. పేరు చిన్నగా ఉన్నా మృత్యువు కంటే భయంకరమైనది . పాలకుల పెడ ధోరణులకు అద్దం పడుతూ పెడ రెక్కలు విరిచికట్టి మరీ చీకటి కూపాల్లో విసిరిపారేసే వికృత క్రీడకు పర్యాయం ఈ చిన్న పదం. అర్బన్ మావోయిజం. దీనికి ఆదీ అంతూ లేదు, రోదనలు, వేదనలు తప్ప. నేనే రాజు, నేనే మంత్రి చేసే అంటూ కఠిన శాసనానికి మారు పేరుగా చెప్పుకోవాలేమో. నిన్న ఓ వరవరరావు. నేడు ఓ ఆనంద్ తెల్తూంబే, అది హైదరాబాద్ అయినా ముంబై అయినా ఒక్కటే, జనారణ్యంలో క్రూరమైన వేటకు మానవీయ విలువలు బలి అవుతున్న దృశ్యాలే. ఏలిన వారి కన్నెర్రకు గురై పూణె జైలులో గడుపుతున్న ఆనంద్ తెల్తుంబే రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ మనవరాలికి భర్త. బుద్ధిజీవి కూడా. ఉన్నత విద్యతో పాటు, సంస్కారం నిండుగా ఉన్నవారు. దేశం గురించి, ప్రపంచం గురించి ఎంతో తెలిసినవారు. సమాజానికి ఉపయోగపడుతున్నవారు. బాధ్యత కలిగిన వారు. అటువంటి ఆనంద్ ఇపుడు అర్బన్ మావోయిస్టుగా మారిపోయారు. ఎలా అంటే సమాధానం లేనంతగా. నమ్మకాన్ని తెగ నమ్ముకున్న ఆయన ఈ వికృత వికటాట్టహాసానికి నిస్సహాయుడై పోయారు. కటకటాల వెనక నెలల తరబడి బంధీగా మారిన ఆనంద్ పాలకుల పెడ ధోరణులతో పాటు, తనదైన మనోవేదనను లేఖ రూపంలో సంధించారు. ప్రజాస్వామ్యప్రియుల మద్దతును అర్ధించారు.

ఆనంద్ రాసిన లేఖ పూర్తి పాఠం 2వ పేజీలో



ఖాకీ X పబ్లిక్

ఎస్ఐపై గ్రామస్తుల దాడి.. జీపు ధ్వంసం.. !

సంచలనం రేపిన మామిడిపాలెం ఘటన

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్ : మండలంలో జరిగిన ఓ ఉత్సవం సందర్భంగా అక్కడకు వచ్చిన ఎస్ఐపై స్థానికులు దాడి చేయడం జిల్లాలో సంచలన మైంది. ఎస్ఐ, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అక్కడ అసభ్య కార్యకలాపాలపై ఆరా తీస్తున్న నేపధ్యంలో ఈ దాడి చోటుచేసు కుంది. పోలీసులపై దాడి చేసి జీపును సైతం మిగతా 2లో



దాడిలో గాయపడిన ఎస్ఐ

బెలూన్ ఫెస్టివల్...గిరిజనం దూరం

స్థానికులను పట్టించుకోని టూరిజం శాఖ



అరకులోయ, న్యూస్‌లీడర్: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అరకులోయలో మూడు రోజులు పాటు జరిగే బెలూన్ ఫెస్టివల్ శుక్రవారం ప్రారంభమైంది. సుమారుగా 15 దేశాలకు చెందిన 20 మంది ప్రతినిధులు పాల్గొంటున్న రెండు బెలూన్లను ప్రదర్శించారు. మొదటిగా బెలూన్ జిల్లా పర్యాటక శాఖ అధికారిణి పున్నామి దేవితోపాటు స్థానిక విద్యార్థులు అలాగే రెండవ బెలూన్‌లో పాడేరు ఐటీడీఓ పీవో డికె బాలాజీ, ఎగురవేశారు. ఈ బెలూన్ పండగకు ఆన్‌లైన్‌లో టికెట్‌లను బుకింగ్ చేసిన పర్యాటకులను లాటరీ పద్ధతిలో బెలూన్ ఎక్కి ఆకాశంలో విహరించారు. ఇదిలా ఉండగా, ఆంధ్రా కాశ్మీర్‌గా పేరు గాంచిన అరకు బెలూన్ ఫెస్టివల్‌కు అరకు మండలం భల్లు గుడ, దళపతి గుడ సమీపంలో అవసరమైన ఏర్పాట్లు మిగతా 2లో

జగమేమాయ!



ఉక్కు బ్లాస్ట్‌ఫర్నేస్-3లో

భారీ పేలుడు

రూ.100కోట్ల వరకూ నష్టం
2జెసిబిలతో సహా 7 బైకులు దగ్ధం
ఉత్పత్తి నిలిపివేత..తప్పిన ప్రాణ నష్టం



విశాఖపట్నం/గాజువాక, న్యూస్‌లీడర్ : విశాఖ ఉక్కులో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. విధి నిర్వాహణలో ఉన్న కార్మికులు బెంబేలెత్తారు. బ్లాస్ట్‌ఫర్నేస్-3లో సంభవించిన పేలుడు కారణంగా మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శనివారం 19-1-2019

మోక్షం కలిగింది

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీ అధ్యక్షుడు, మంత్రి కళా వెంకటరావు చేతుల మీదుగా ఈ నెల 23న విగ్రహావిష్కరణ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. మొత్తానికి ఎన్టీఆర్ వర్ధంతి వేళ ఆయన విగ్రహావిష్కరణకు సంబంధించిన కీలకమైన నిర్ణయంతీసుకోవడం పట్ల అభిమానులు సైతం ఆనందంవ్యక్తం చేస్తున్నారు. లీడర్ పత్రిక ఈ విషయాన్ని బయటపెట్టడం వల్లనే ఇది సాధ్యపడిందని కూడా ప్రశంసిస్తున్నారు.

ప్రవీణుడు కదిలాడు

(మొదటిపేజీ తరువాయి)

కూడా కలెక్టర్‌గా ప్రవీణ్ కుమార్ పనితీరుకు మచ్చతెచ్చేదే. అక్కడ అర్హత లేని వారికి సైతం భూముల నష్టపరిహారం ఇప్పించి అధికార పార్టీ పెద్దలు చెప్పినట్లుగానే నడచుకున్నా రన్న అపకీర్తిని మూటకట్టుకున్నారు. ఈ మధ్యన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన ఎంవీవీఎస్ మూర్తి స్మారక మందిరం కోసం ప్రభుత్వ భూమిని సైతం క్షణాలలో ఫైలు కదిపేసి ఇచ్చిన తీరు ఆయన అధికార పార్టీ పక్షపాతాన్ని చాటి చెప్పింది. ఇక, విశాఖ బీచ్ రోడ్డులో ఎటువంటి నిబంధనలూ లేకుండా వెలసిన ముగ్గురు ప్రముఖుల విగ్రహాల విషయంలోనూ అనధికార అనుమతులు ఇచ్చేసి విశాఖ స్థానికుల మనోభావాలను దెబ్బతీశారన్న విమర్శలూ ఉన్నాయి. విశాఖ ఉత్సవ్ వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు నగరంలో జరిగినపుడు అధికార పార్టీలోని మిగిలిన ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములను చేయకుండా కేవలం ఓ వర్గానికే కొమ్ము కాయడం ద్వారా రాజకీయ రచ్చకు అవకాశం కల్పించారు. గడచిన కొన్నాళ్లుగా సీనియర్ మంత్రి అయ్యన్నపాత్రుడు వంటి వారు విశాఖ ఉత్సవ్‌తోపాటు, అనేక ముఖ్య కార్యక్రమాలకు రాకపోవడం వెనుక కలెక్టర్ ఒంటెత్తు పోకడలే కారణమన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇలా మంత్రి గంటా చెప్పినట్లే వింటూ జిల్లాలో కలెక్టర్‌గా తన స్థాయిని బాగా తగ్గించుకున్నారన్న విమర్శలు ప్రవీణ్‌కుమార్‌పైన ఉన్నాయి. ఇక, పనితీరు తీసుకుంటే ఆయన హయాంలో జిల్లా అభివృద్ధి జరిగింది పెద్దగా లేదన్నది అందరి మాటగా ఉంది. ముఖ్యంగా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో వరుసగా సమ్మిట్లు, ఈవెంట్లు పెడుతూ హడావుడి చేస్తే ప్రభుత్వ అధికారిగా, జిల్లా పెద్దగా కలెక్టర్ చేదోడు వాదోడుగా ఉండడం తప్పించి జిల్లా ప్రగతికి సంబంధించి సరైన ప్రణాళికలను రచించలేకపోయారని, తటస్థ వైఖరిని కొనసాగించలేకపోయారని ఆరోపణలు ఉన్నాయి. విశాఖ కలెక్టర్‌గా గతంలో చాలామంది పనిచేసి తమదైన మార్కు చూపించారు. వారి పనితీరును ఇప్పటికీ జనం మెచ్చుకుంటారు. వారి ముద్ర ఇక్కడ అభివృద్ధితో స్పష్టంగా కనిపిస్తుంది. వారు తదనంతర కాలంలో మరింత ఉన్నత స్థానాలకు బదిలీపై వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ, ప్రవీణ్‌కుమార్ గురించి చెప్పుకునేందుకు అలాంటిదేమీ లేదన్న పెదవి విరుపే అందరిలోనూ ఉంది. అధికార పార్టీ మద్దతు ఉంటే చాలు మరేం అక్కరలేదన్నట్లుగా ఆయన వ్యవహరించిన తీరు ఆ అత్యున్నతమైన పదవికి మచ్చ తెచ్చేదేనన్నది పలువురి మాటగా ఉంది. కలెక్టర్‌గా పశ్చిమ గోదావరి జిల్లాకు బదిలీపై వెళ్తున్న ప్రవీణ్ అధికార ముద్రను మాత్రమే తన వెంట తీసుకువెళ్తున్నారన్నది నిజం. ఆయన స్థానంలో వచ్చే కొత్త కలెక్టర్ కాటంనేని భాస్కర్ మీద సైతం అధికార పార్టీ ముద్ర ఉండడం విశేషం. అయితే, ఎన్నికల వేళ బాధ్యతాయుతమైన ఉన్నతపదవిలో ఉన్న వారు తరతమ భేదాలను పక్కన పెట్టి ప్రజాహితం కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నది జనం మాటగా ఉంది. మరి, కొత్త కలెక్టర్ ఏ విధంగా పనితీరును కనబరుస్తారన్నది చూడాలి.

భారీ పేలుడు

(మొదటిపేజీ తరువాయి)

ప్రొక్లయినర్లు, కార్మికుల ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. సుమారు వంద కోట్ల రూపాయల వరకూ నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు. వారం రోజుల వరకూ బిఎఫ్-3లో పనులు నిలిపివేస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించింది. భారీగా ఆస్థినష్టం వాటిల్లినప్పటకీ ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. బిఎఫ్-3 క్యాబిన్‌లలో ఉన్న ఉద్యోగులు ప్రమాదాన్ని గుర్తించి పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రతిష్టాత్మక విశాఖ ఉక్కులో వరుస ప్రమాదాలు కార్మికుల్ని వణికిస్తున్నాయి. ఇక వివరాల్లోకి వెళితే విశఖ స్టీలుప్లాంట్‌లో గోదావరి, కృష్ణ బ్లాస్ట్ ఫర్నేస్‌లతో పాటు మూడోది బిఎఫ్-3ని నిర్మించారు. ఇది మూడోది కొత్తది. ఇక్కడ పియర్స్ సహాయంతో ముడిసరకులు మిక్స్ అవుతాయి. అనంతరం ద్రవ ఉక్కు స్టీలుమెల్టింగ్ షాపుకు వెళ్తుంది. శుక్రవారం ఉదయం ఇక్కడ అధిక ఒత్తిడి కారణంగా బ్లో పైపు పేలిపోవడంతో పెద్ద శబ్ధంతో పేలుడు సంభవించింది. రా మేటీరియల్ హేండిల్ చేసేందుకు వినియోగిస్తున్న 2ప్రొక్లయినర్(జెసిబి)లు దగ్ధమయ్యాయి. అలాగే కార్మికులు పార్క్ చేసిన 7ద్విచక్రవాహనాలు పేలుడు కారణంగా దగ్ధమయ్యాయి. మూడు ఫోర్స్ లిఫ్ట్ పూర్తిగా కాలిపోయాయి. 15రోజులుగా గోదావరి, కృష్ణ బ్లాస్ట్ ఫర్నేసులు మరమ్మతులకు గురి కావడంతో పూర్తిగా మూడో బిఎఫ్ పైనే ఆధారపడి పనిచేస్తున్నారు. దీంతో బిఎఫ్-3లో ఒవర్ లోడు పడింది. అలాగే ఏడాదికి 7200 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 9200 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని పెంచేందుకు యాజమాన్యం యత్నిస్తుంది. ఈ నేపథ్యంలో ఇక్కడ ఒవర్‌లోడు పెరిగింది. ఇదే వరస ప్రమాదాలకు పేలుళ్లకు కారణంగా కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఉక్కులో వరుస ప్రమాదాలు కారణంగా కార్మికులు భయాందోళనల మధ్య పనిచేసే దుస్థితి దాపురించింది. సురక్షిత, భద్రతతో కూడిన పని ప్రదేశాలను కార్మికులకు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంది. ఈ దిశగా కృషి చేయాల్సిన యాజమాన్యం ఉత్పత్తి ఒక్కటే లక్ష్యంగా అనే అవకతవకలకు పాల్పడుతుందని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. విశాఖ ఉక్కులో వరుస ప్రమాదాలు కార్మికుల్ని వణికిస్తున్నాయని, సరైన అధికారుల పరిశీలన లేకపోవడం, అధికారుల సమన్వయం లోపంతో కూడా స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గంధం వెంకట్రావు పేర్కొన్నారు.


ఉత్పత్తి నిలిపివేశాం-యాజమాన్యం

శుక్రవారం విశాఖ ఉక్కు బ్లాస్ట్‌ఫర్నేస్-3లో జరిగిన పేలుడు కారణంగా ఉత్పత్తి నిలిపివేసినట్టు యాజమాన్యం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. బ్లాస్ట్‌ఫర్నేస్-3లో జరిగిన ప్రమాదం చిన్నదానికి పేర్కొంది. అలాగే పేలుడు కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నట్టు తెలిపింది. బిఎఫ్-3లో పూర్తి స్థాయి మరమ్మతులు జరిగిన తర్వాతే ఉత్పత్తిని పునరుద్దరిస్తామని తెలిపింది.

మీ మద్దతు నాకిప్పుడు కావాలి : ఆనంద్ తెల్తుంబే

నాతో పాటు నిందితులైన మరో తొమ్మిదిమంది ఇప్పటికీ జైలులో ఉన్నారు. చట్టపరమైన ప్రక్రియల వేధింపులకు గురవుతున్నారు. మీ అందరి సహకారమూ మద్దతూ కోరే అవకాశం నాకు వచ్చిన విధంగా వారికి రాలేదు. మీరు ఇప్పుడు నాకు అండగా నిలిస్తే అది కేవలం నాకు, నా కుటుంబ సభ్యులకు మాత్రమే గాక మా అందరికీ తోడ్పడుతుంది. మీరు ఈ దేశంలో పాలిస్తున్న ఫాసిస్టు మూకలను ఎదిరించి నిలిచే వారున్నారన్న స్పష్టమైన సందేశం ఇచ్చినవారౌతారు. నేను అహమ్మదాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ విద్యార్థిని. ఐఐటి ప్రొఫెసరును. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటిడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా ఉన్నాను. పెట్రోనెట్ ఇండియాకు గతంలో మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇవోగా పని చేశాను. 26 పుస్తకాలు రచించాను. ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీకి కాలమిస్టును. కులం-వర్గం, సామాజిక అంశాలు, ప్రభుత్వ విధానాలపై అసంఖ్యాకంగా వ్యాసాలు రాశాను. ఒక మేధావిగా, ప్రజాతంత్ర హక్కుల కోసం, విద్యా హక్కు కోసం కృషి చేస్తున్నాను. అటువంటి నేను ఈ రోజు 'అర్బన్ మావోయిస్టు'గా ముద్రపడి అరెస్టయ్యే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాను. స్వతంత్రానంతర భారతదేశంలో ప్రభుత్వం పన్నిన అతినీచమైన కుట్ర ఇది. మీ మద్దతు నాకిప్పుడు కావాలి. నాపై పూనే పోలీసులు దాఖలు చేసిన తప్పుడు ఫిర్యాదును ఎఫ్ఐఆర్ను కొట్టివేయాలని నేను చేసుకున్న అభ్యర్థనను 14-1-2019న సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి మీడియా ద్వారా మీకు ఈ పాటికే తెలిసివుంటుంది. అదే ఉత్తర్వులో నాకు ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి నాలుగు వారాల వ్యవధిని ఇచ్చారు. ఇంతవరకూ నేను పూనే పోలీసులు నాపై మోపిన ఆరోపణలన్నీ కల్పితాలేనని, కట్టుకథలని, కుట్రపూరితంగా ఈ కేసును నాపై బనాయించారని కోర్టులో రుజువు చేసుకోగలుగుతానన్న విశ్వాసంతో ఉన్నాను. అందుకే మిత్రుల సహాయాన్ని ఇంతవరకూ కోరలేదు. నా నమ్మకం వమ్మైంది. ఇప్పుడు పూనే లోని సెషన్స్ కోర్టు స్థాయి నుండి సుప్రీంకోర్టు స్థాయి వరకు ఎక్కడో ఒక దగ్గర బెయిలు తెచ్చుకోడానికి స్వల్ప వ్యవధి మాత్రమే నా వద్ద మిగిలింది. నన్ను అరెస్టు చేసే ప్రమాదం నుంచి కాపాడుకోడానికి అందరి దృష్టిలోనూ పడేలా ఒక బలమైన ప్రచార ఉద్యమాన్ని నడిపి వివిధ తరగతుల ప్రజానీకం నుండి మద్దతు సేకరించాల్సిన తరుణం వచ్చింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద అరెస్టవ్వడమంటే సంవత్సరాల తరబడి నిర్బంధానికి, వేధింపులకు గురవడమేనని మనలో చాలా మందికి బహుశా తెలియదేమో. ఒక కరుడుగట్టిన నేరస్తుడు సైతం ఒకటో, రెండో సంవత్సరాల శిక్షతో బైటపడే వీలుంది. కాని ఈ చట్టం కింద అరెస్టయితే ఏ నేరమూ చేయని వ్యక్తి సైతం సంవత్సరాల తరబడి జైలులోనే మగ్గిపోతాడు. రాజకీయ నేతల ఆదేశాల ప్రకారం ఈ చట్టం కింద కేసును బనాయించిన పోలీసులు తమ వద్ద తగిన సాక్ష్యాధారాలున్నాయన్న ప్రకటనలో నిరపరాధులను సైతం ఏళ్ల తరబడి జైలులోనే ఉంచే వీలుంది. నేను అరెస్టుకు భయపడడం లేదు. కాని నా లైబ్రరీలోని పుస్తకాలు నా జీవితంలో విడదీయలేని భాగం అయిపోయాయి. సగం సగం రాసుకున్న రాత ప్రతులు, పరిశోధనా వ్యాసాలు, ప్రచురణకర్తలకు రాసి పంపుతానని అంగీకరించిన గ్రంథాల ప్రతులు, నా ల్యాప్టాప్-ఇవన్నీ కూడా నా జీవితంలో విడదీయలేని భాగాలైపోయాయి. ఎందరో రీసెర్చి విద్యార్థులు నా వద్ద గైడెన్సుకు రిజిస్టరు చేసుకున్నారు. వారికి నేనిస్తున్న గైడెన్సు మధ్యలో ఆగిపోయి వారి భవిష్య త్తుకూ నష్టం కలుగుతుంది. నా కార్యకలాపాలపై మా సంస్థ పెట్టిన ఖర్చు వృథా అవుతుంది. నన్ను బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ లోకి తీసుకున్న సంస్థలకూ ఇబ్బంది కలుగుతుంది. అసంఖ్యాకంగా ఉన్న నా మిత్రులకు దూరం అవుతాను. నా కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా నా భార్యకు (ఆమె బాబాసాహెబ్ అంబేద్కర్ మనుమరాలు) నా కుమార్తెలకు ఇబ్బంది కలుగుతుంది. 2018 ఆగస్టు నుంచీ నాకేమీ కానున్నదో అన్న ఆందోళనలో వారంతా ఇప్పటికీ తీవ్ర మనోవేదనకు లోనై వున్నారు. నేను నిరుపేద కుటుంబం నుండి వచ్చాను. నా మేధో కృషితో దేశంలోని అత్యుత్తమ సంస్థలలో చదువుకోగలిగాను. ఐఐఎం, అహమ్మాదాబాద్లో చదువుకున్న వాడిగా నేను చాలా సుఖవంతమైన జీవితం గడిపే వీలుంది. అయితే చుట్టూ వున్న సమాజంలో జరుగుతున్న అవకతవకలను నేను విస్మరించలేకపోయాను.

అందుకే నేను, నా కుటుంబం సాధారణ జీవితం గడపడానికి సరిపడా మాత్రమే సంపాదించి తక్కిన సమయంలో నా మేధోపరమైన కృషి ద్వారా నేను నివసిస్తున్న రాష్ట్రంలో నా చుట్టూ వున్న ప్రపంచంలో జరుగుతున్న అన్యాయాలను సరిచేయడానికి కృషి చేస్తున్నాను. ఈ రకమైన నా దృక్పథం వలనే నేను విద్యార్థి దశలో ఉన్న కాలం నుండే పౌర హక్కుల సంఘంలో భాగస్వామినయ్యాను. ప్రస్తుతం దాని ప్రధానకార్యదర్శిగా ఉన్నాను. విద్యా హక్కు కోసం ఏర్పడిన అఖిలభారత వేదిక అధ్యక్షవర్గ సభ్యుడిగా కూడా ఉన్నాను. నా అసంఖ్యాకమైన రచనలలో గాని, నిస్వార్థపూరితమైన కార్యకలాపాలలో గాని చట్ట వ్యతిరేకమైనదేదీ ఇనుమంతైనా లేదు. నా యావత్తు విద్యా సముపార్జన దశలోగాని, నాలుగు దశాబ్దాలు సాగిన నా ఉద్యోగంలో గాని ఒక్క మచ్చ కూడా లేదు. అత్యున్నత స్థాయి నిజాయతీతో, నిబద్ధతతో నేను వ్యవహరిం చాను. అందు వలన ఈ రాజ్యం, ఈ రాజకీయ వ్యవస్థ నన్ను ఒక నేరస్తుడిగా అతి నీచమైన రీతిలో ముద్రవేసి నిలబెడతాయని నేను కలలో కూడా ఊహించలేదు. ఈ దేశంలోని రాజ్య వ్యవస్థ అమాయకులైన పౌరులను నేరగాళ్లుగా చిత్రీకరించి అసలైన దొంగలను, దోపిడీదారులను రక్షిస్తూ, తీవ్ర అసమానతలకు కారణం అవుతోంది. గత సంవత్సరం జరిగిన 'ఎల్గర్ పరిషత్' అనే అత్యంత నిరపాయకరమైన కార్యక్రమాన్ని సైతం ఒక నేరపూరితమైన కుట్రగా మార్చి వేసింది ప్రభుత్వం. అందులో మానవ హక్కుల ఉద్యమకారులు, మేధావులు, ప్రజా ఉద్యమాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కాని ప్రభుత్వానికి అందులో కుట్ర మాత్రమే కనపడింది! తనను వ్యతిరేకించే వారిపై అత్యంత నీచమైన తీరులో ప్రభుత్వమే కుట్ర పన్ని కేసుల్లో ఇరికించడం కనీస ప్రజాస్వామ్య విలువలు కూడా లేవనడానికి సంకేతం. ఇప్పుడీ కేసు ఒక ముఖ్యమైన ఘట్టానికి చేరింది. నేను అమాయకంగా పెట్టుకున్న నమ్మకాలన్నీ వమ్మయ్యాయి. అరెస్టు తప్పదన్న పరిస్థితిలో నేను హతాశుడినై వున్నాను. నాతో పాటు నిందితులైన మరో తొమ్మిదిమంది ఇప్పటికీ జైలులో ఉన్నారు. చట్టపరమైన ప్రక్రియల వేధింపులకు గురవుతున్నారు. మీ అందరి సహకా రమూ మద్దతూ కోరే అవకాశం నాకు వచ్చిన విధంగా వారికి రాలేదు. మీరు ఇప్పుడు నాకు అండగా నిలిస్తే అది కేవలం నాకు, నా కుటుంబ సభ్యులకు మాత్రమే గాక మా అందరికీ తోడ్పడుతుంది. మీరు ఈ దేశంలో పాలిస్తున్న ఫాసిస్టు మూకలను ఎదిరించి నిలిచే వారున్నారన్న స్పష్టమైన సందేశం ఇచ్చినవారౌతారు. అందువలన మీరు సంతకాల సేకరణ, పత్రికా ప్రకటనలు, వ్యాసాలు, మరే ఇతర పద్ధతుల ద్వారానైనా గాని మీ ఆగ్రహాన్ని, నిరసనను, అభ్యంత రాన్ని ప్రకటించి ఈ ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.

బెలూన్ ఫెస్టివల్...గిరిజనం దూరం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు అంతర్జాతీయంగా పేరొందిన 15 దేశాలకు చెందిన పైలట్లు (బెలూన్లు నడిపేవారు) 20 బెలూన్లతో ఇప్పటికే అరకు చేరుకున్నారు. వీరితో పాటు అతిథుల మర్యాద కోసం తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేశారు. బెలూన్లలో షికారు చేసేందుకు ఆన్‌లైన్‌లో 4 వేల మంది నమోదు చేసుకున్నారు. బెలూన్లు 5 వేల అడుగుల ఎత్తు వరకు ఎగిరే అవకాశం ఉన్నప్పటికీ ఎయిర్ ట్రాఫిక్ నిబంధనల కారణంగా 2,500 అడుగుల ఎత్తున విహరించవచ్చు. దీంతో ఏజెన్సీ అందాలను ఆకాశం నుండే ఉచితంగా వీక్షించవచ్చు. ఒక్కో బెలూన్ గంటపాటు ఆకాశయానం చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇందులో ఒకసారి ఐదుగురు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు ఉంది. ఈ విధంగా రోజుకి 70 మంది ఆకాశం నుంచి అరకు ఏజెన్సీ అందాలు చూసే అవకాశం ఉంటుంది. దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున లాటరీ తీసి మొత్తం 210 మందికి ఆకాశయానం చేసే అవకాశం కల్పిస్తామని టూరిజయం శాఖ అధికారులు తెలిపారు. గత ఏడాది బెలూన్ ఫెస్టివల్ నిర్వహించినప్పటికీ వాతావరణం అనుకూలించక పోవడంతో రద్దయింది.

మంచినీళ్లు లేవు గానీ...ఫెస్టివలా..?

గిరిజనులకు ప్రాధాన్యతలేని బెలూన్ ఫెస్టివల్ దండగని భావిస్తున్నారని సీపీఎం నాయకుడు కె సురేంద్ర అన్నారు. 10 కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ టూరిజం శాఖ అత్యంత ప్రతిష్మాత్మకంగా బెలూన్ ఫెస్టివల్ నిర్వహించిందని. ఈబెలూన్ ఫెస్టివల్‌లో పాల్గొనడానికి ప్రతి ఒక్కరి నుంచి మూడువేల రూపాయలు వసూలు చేసారన్నారు.. సామాన్య గిరిజనులకు ఇది కష్ట సాధ్యమైందని ఈ గ్రామంలో తాగడానికి మంచినీరే లభించదని, కానీ ఫెస్టివల్‌కు వచ్చే అతిథుల కోసం ప్రభుత్వం కోట్లాదిరూపాయలు ఖర్చుచేసి తాగునీటి సదుపాయం, ఫైవ్‌స్టార్ వసతులు కల్పించిందని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బెలూన్ ఫెస్టివల్‌పై ఉన్న శ్రద్ధ గిరిజన విద్య, ఆరోగ్య, ఉపాధికి లేదని వాపోయారు. గిరిజనులు చలితో వణుకుతుంటే దుప్పట్లు పంపిణీ చేయలేని ప్రభుత్వం బెలూన్ ఫెస్టివల్‌కు కోట్లు ఖర్చుచేసిందని, వర్షాలు లేక కరవుతో అల్లాడుతుంటే బెలూన్లు ఎగురవేసే అతిథులకు బీర్, బ్రాందీ, బొంగుచికెన్‌లతోహడావుడి చేసిందని విమర్శించారు. గిరిజన నిరుద్యోగులు స్పెషల్ డీఎస్సీ తీస్తారనే ఆశతో వున్న పట్టడం లేదని. టూరిజంలో పనిచేస్తున్న 200 మంది గిరిజన కార్మికులకు పర్మినెంట్ చేయమంటే డబ్బులు లేవని, బెలూన్ ఫెస్టివల్‌కు కోట్లు ఖర్చు చేస్తోందని, ఇటువంటి సంఘటనలద్వారా ప్రభుత్వానికి గిరిజనులపై ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి దత్తత పంచాయితీ పెదలబుడు గ్రామంలో 10-12, డిగ్రీ, పీజీ,ఇంజినీర్ చదివిన వారు 100 మంది ఉన్నా నాలుగున్నరేళ్లగా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, అరకు హాస్పిటల్లో సరైన డాక్టర్లు మందులు లేవని, బెలూన్స్‌పై పెట్టే ఖర్చు ఇటువంటివాటిపై పెడితే గిరిజనులకు ఉపయోగపడుతుందన్నారు. గిరిజన ప్రాంతంలో త్రాగునీరు, సాగునీరు, విద్య, ఆరోగ్యానికి, మౌలిక సమస్యలపై ఖర్చుపెడితే ఎంతో మేలు జరుగుతుందని. ప్రపంచంలోనే అందమైన ధింసానృత్యమని, కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఈ పండుగలకు అడిస్తే లక్షల మంది గిరిజనులు పాల్గొంటారని, తద్వారా గిరిజనుల ఆచారాలు గౌరవించినట్టు ఉంటుందన్నారు. ఈ బెలూన్ పండుగలో ఒక సామాన్య గిరిజనుడు పాల్గొనే అవకాశంలేని ˇ గిరిజనులకు దండగ అని భావిస్తున్నామన్నారు. గతేడాది 5కోట్లు ఖర్చు చేసారని ఈ బెలూన్ పండగకు పక్కనే ఉన్న మడగడ పీహెచ్‌సీ కు మాత్రం రూపాయి ఇవ్వరని, హాస్పిటల్ బాగుచెయ్యరని.. టూరిజం శాఖవారు మాత్రం గిరిజన గ్రామాలు, సంస్కృతి, ప్రకృతి చూపించి వ్యాపారం చేస్తున్నాయన్నారు.

19న లోక్‌నాయక్ ఫౌండేషన్ వార్షికోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

జాస్తీ చలమేశ్వర్, ప్రస్తుత సుప్రీంకోర్టున్యాయమూర్తులు శరద్ అరవింద్ బాబ్డే, లావు నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రముఖ జర్నలిస్ట్ అప్పరుసు కృష్ణారావు అవార్డుగ్రహీతలను పరిచయం చేస్తారన్నారు. విశాఖపట్నం కళాబారతి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం అయిదు గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అందరూ హాజరవ్వాలని కోరారు. అవార్డుల ప్రధానోత్సవ అనంతరం తామూ శివప్రసాద్ దర్శకత్వంలో రాజస్తాన్ జైపూర్‌కు చెందిన కళాకారులచే 'బారిస్టర్ పార్వతీశం' నాటకం పూర్తి నిడివిలో ప్రదర్శించబడుతుందన్నారు.

సాహిత్య అకాడమి ఇపుడా ...

అధికారంలోకి వచ్చిన నాలుగున్నరసంవత్సరాల తరువాత సాహిత్యఅకాడమి ఏర్పాటుచేయడం ప్రజల్ని మభ్యపెట్టడానికేనా అని ముఖ్యమంత్రి చంద్రబాబుని ప్రశ్నించారు. మేధావులైన హరికృష్ణ, ఇనాక్ వంటివారిని చైర్మన్లగా నియమించడం శుభపరిణామమే అయినప్పటికీ అకాడమీకి బోర్డుమెంబర్లు లేరని, కార్యాలయంలేదని, బోర్డుమెంబర్లు కూడా లేని చైర్మన్ పదవులు కేవలం అలంకార ప్రాయమన్నారు. భాషా, సాహిత్యం, సంగీతం, కళారంగాలపై చిన్నచూపు తగదన్నారు. విశ్వవిద్యాలయాల వైస్‌చాన్స్‌లర్ల నియామకాలని తప్పుబట్టారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ వీసీ పదవీబాధ్యతలు నుంచి తొలగిన తరువాత శ్రీకాకుళం యూనివర్సిటీ వీసీకి అదనపు బాధ్యతలు అప్పగించడంలో ఆంతర్యమేమిటన్నారు. ఉన్నతవిద్యావ్యవస్థ ను భ్రష్టుపట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఖాకీ x పబ్లిక్

(మొదటిపేజీ తరువాయి)

ధ్వంసం చేసిన సంఘటనతో ఇపుడు మామిడిపాలెం గ్రామం మారుమోగుతోంది. ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి రూరల్ మండలంలో మామిడిపాలెం గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి గ్రామస్తులు రూరల్ పోలీసుల అనుమతిని తీసుకొని రికార్డింగు డ్యాన్సును ఏర్పాటు చేశారు. డ్యాన్సు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన ఒక పార్టీ నాయకుడు రూరల్ ఎస్పీ అట్టాడ బాబుజీకి ఇచ్చిన సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ ఆదినారాయణరెడ్డి, సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే రికార్డింగ్ డ్యాన్సు సాయంత్రం ఆరు నుంచి తొమ్మిదిన్నర వరకు నిర్వహించి ముగించడం జరిగిందని ఆ గ్రామానికి చెందిన స్థానికులు తెలిపారు. రూరల్ ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి వెళ్లేటప్పటికే రికార్డింగ్ డ్యాన్సు నిలిపివేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. అయితే అక్కడ ఏర్పాటు చేసిన లైట్‌ను ఎస్ఐ పగులగొట్టడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్తులకు, పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. మండల టీడీపీ నాయకుడు కరణం శ్రీనివాసరావు (చెక్కలన్న)ను నువ్వు ముందు జీపు ఎక్కమని ఫిల్టు పట్టుకోవడంతో శ్రీనివాసరావు జారిపడిపోయాడు. దీంతో ఒక్కసారిగా స్థానికులలో ఒక్కసారిగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేసి ఎస్ఐతో పాటు, సిబ్బందికి దేహశుద్ధి చేసి వాహనాన్ని ధ్వంసం చేశారు. ఈ విషయంపై మండల తెలుగుదేశంపార్టీ నాయకుడు కరణం శ్రీనివాసరావును వివరాలు కోరగా రికార్డింగు డ్యాన్సు తొమ్మిదిన్నరకు నిలిపివేస్తే రాత్రి పదిన్నర సమయంలో వచ్చి ఎస్ఐ ఈ విధంగా ప్రవర్తించడం ఆశ్చర్యం వేసిందన్నారు. రాత్రి పదిన్నర సమయంలో వచ్చి అసభ్యకరంగా రికార్డింగు డ్యాన్సులు నిర్వహించడం ఏమిట అని ఎస్ఐ అనగా ఆ సమయంలో రికార్డింగు డ్యాన్సర్లు లేరని, ఉంటే అదుపులోకి తీసుకొండని చెప్పడం జరిగిందన్నారు. ప్రోగ్రామ్ నిర్వహించుకునేందుకు అనుమతులు ఇచ్చి కూడా ఈ విధంగా పోలీసులు వచ్చి ఈ విధంగా ప్రవర్తించడం అన్యాయమన్నారు.

సీఐ వివరణ...

మండలంలోని సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా 144సెక్షన్ ఈ నెల 20వ వరకు అమలులో ఉందన్నారు. పోలీసులు అనుమతి తీసుకోకుండానే మామిడిపాలెం గ్రామంలో రికార్డుంగు డ్యాన్సు నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో అక్కడకి వెళ్లడం జరిగిందన్నారు. ఈ ఘర్షణ విషయమై గ్రామానికి చెందిన 15 నుంచి 20మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ రామచంద్రరావు తెలిపారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

మంగళపాలెంలో గడప గడపకు వైయస్సార్ నవరత్నాలు



గోపాలపట్నం,న్యూస్‌లీడర్ 57వ వార్డు మంగళపాలెంలో గాజువాక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు వైయస్సార్ పార్టీ నవరత్నాలు ప్రసారం చేసింది రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీని గెలిపించి తెలుగుదేశం పార్టీనితరిమి కొట్టాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దాడి నూకరాజు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి



ఆర్కేబీచ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు



రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :ఆర్‌కె బీచ్ వద్ద వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పార్టీ కార్యాల యంలో రక్తదాన శిబిరం నిర్వ హించారు. టీబీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చే శారు. నగరంలో వాడవాడలా ఎన్టీ ఆర్ వర్ధంతి జరిగింది. ఎన్టీఆర్ మహ నీయుడని ఆయన ఆశయాలు అందరూ పాటించాలని అంద రూ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవంతి శ్రీని వాస్, ఎమ్మెల్యేలు వాసుపల్లి, గణబాబు, గీతం ఛైర్మన్ భరత్, సిహెచ్ పట్టాభిరామ్ పైలా ముత్యా లనాయుడు, ఆళ్ళశ్రీను, మహిళా నాయకులు పాల్గొ న్నారు.

గాజువాకలో....



స్వర్గీయ ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న పల్లా

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి వేడుకలు గాజువాకలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుక ల్లో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఎన్టీఆర్ చిత్రపటానిక పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల అభ్యున్నతకు అహర్నిషలు కృషిచేసిన నాయుకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. పేదలకు కూడు, గూడు, బట్టలు కల్పించేందుక అనేక సంక్షేమ పథకాలను ఆయన రాష్ట్రంలో అమలు చేశారన్నారు. ఆంధ్రుల అన్నగా కీర్తిగాంచిన స్వర్గీయ ఎన్టీఆర్ నేటి రాజకీయ నాయకులెందరికో రాజకీయ భవిష్యత్‌నిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పప్పు రాజారావు, ప్రభావతి, విల్లారామ్మోహన్ కుమార్, చట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుశక్తి ఆధ్వర్యంలో



తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆర్కే బీచ్‌లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం కేం ద్రంపై పోరాడే సమయం ఆసన్నమైం దని నాడు తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు నిలబెడ్తే నేడు కేంద్ర ప్రభుత్వం తెలుగు జాతిని అణచివేయు టానికి కృషి చేస్తోందని తెలిపారు. తెలుగు జాతి ప్రజలందరు ' సింహాలై చూపాలి తెలు గు జాతి పౌరుషం ' నాడు స్వర్గీయ ఎన్‌టి ఆర్ కేంద్రం మెడలు వంచినట్లే నేడు తెలుగు జాతి ఆత్మగౌరవంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్రంపై తిరుగుబాటు చేశారు. రాష్ట్ర ప్రజలం దరు పార్టీలకతీతంగా సమైఖ్యంగా నిలబడాలని రామ్ కోరారు. ఈ కార్యక్ర మంలో ప్రొ॥ వి.బాలమోహన్‌దాస్, మాజీ ఉప కుల పతి నాగార్జున యూనివర్సిటీ, శ్రీమతి కాకర్ల సుజాత, తెలుగుశక్తి కార్యదర్శి వి.వంశీబాబు, లాడే కిషోర్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డు రామాలయం వద్ద

68వ వార్డు ప్రధాన రహదారి రామాలయం దగ్గర స్వర్గీయ నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పథకం శెట్టి ఘన బాబు పాల్గొన్నారు ముందుగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన





స్వర్గీయ తెలుగుదేశం పార్టీ ఆధినేత , మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా బీచ్‌రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి ప్రముఖ సంఘ సేవకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఏకైక వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు ఢిల్లీ కబంధహస్తాల నుండి విముక్తి చేసిన ఘనత దివంగత నేత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దన్నారు సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని నమ్మే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు పార్టీని స్థాపించి అతి కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రి పదవులు చేపట్టి ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా పరిపాల సాగించారన్నారు ఆయన అడుగుజాడల్లోనే మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుస్తున్నారన్నారు ప్రత్యేక హోదా గురించి అడిగినందుకు మనపై ప్రధాన మంత్రి మోడీ కట్టారన్నారు ఈ కార్యక్రమంలో నగర టీడీపీ ఉపాధ్య క్షుడు మూర్తి యాదవ్ వార్డు అధ్యక్షుడు నారి పిన్ని సత్తిరాజు నగర మహిళా కార్యదర్శి పిడుగు మంగ లక్ష్మి తులసి రామ్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

31వ వార్డు టీడీపీ కార్యాలయంలో



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని స్థానిక 31వ వార్డులో ఎన్టీఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, టీడీపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో గోగినేని సాంబశివరావు ఘనంగా నిర్వహించారు. తొ లుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పేద బడుగు బలహీన వర్గాలకు అం దించిన వివిధ సంక్షేమ పథకాల గురించి మననం చేసుకున్నారు. తెలుగు దేశంపార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతిఒక్కరు నిరంతరం శ్రమించాలన్నారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 21వతేదీన న్యూకాలనీ సెంటర్‌లో ఎన్టీఆర్ కాంస్యవిగ్రహాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కళావెం కటరావు చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్టు తెలి పారు. ఈకార్య క్రమంలో దువ్వి కాళీప్రసాద్, కన్నం వెంకటరమణ రావు, ముక్కి రామ కృష్ణ, ముప్పాళ్ల శ్రీకృష్ణ, ఎం.ఎల్.ఎన్.రావు, ఎన్.గోపాల స్వామి, జనపాల క్రిష్ణ, తవిటయ్య, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

40వ వార్డు మర్రిపాలెం మహారాణి వీధిలో...



స్వర్గీయ నందమూరి తారకరామారావు 23వ వర్ధంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. ఈ మేరకు స్థానిక 40వ వార్డు మర్రిపాలెం మహారాణి వీధిలో వార్డు టిడిపి అధ్యక్షుడు డాక్టర్ ఎండి జాకీర్ ద్దీన్ ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ మేరకు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఎన్టీఆర్ జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో వార్డు మహిళా కార్యదర్శి ఈసారపు మం గమ్మ ,జె వి భాస్కరరావు ,మాధవరావు ,పరదేశి బాబూ,మరి అధిక సంఖ్యలో మహిళలు స్థానికులు పాల్గొన్నారు

67వ వార్డులో

స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ బుచ్చిరా జుపాలెం లో ఎంటీ రామారావు వర్ధంతి వేడుకలు వార్డు టిడిపి అధ్యక్షుడు నమ్మి శ్రీను ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ని యోజకవర్గం శాసనసభ్యుడు పి గణబాబు హాజరయ్యి ఎన్టిరామారావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి నారు .ఈ కార్యక్రమంలో నరవ పైడిరాజు యలమంచిలి ప్రసాద్, బొమ్మిడి రమణ ,మరియు స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

41వ వార్డు ఐటీఐ జంక్షన్ కూదలిలో

స్థానిక జీవీఎంసీ 41వ వార్డు ఐటి ఐ జంక్షన్ కూడలి వద్ద వార్డు టిడిపి అధ్యక్షుడు పెంటకోట త్రినాథ్ రావు ఆధ్వర్యములో ఎన్టీఆర్ వర్ధనతి శు క్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ మేరకు ఎన్టీఆర్ విగ్రహం మనకు పాలాభిషేకం చేసిన అనంతరం పూలమాలలు వేసినారు .తదనంతరం జోహార్ జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కార్పొరేటర్ పెంటకోట వీరలక్ష్మి, కుట్టా కార్తిక్ అధిక సంఖ్య లో మహిళలు స్థానికులు పాల్గొన్నారు .

43వ వార్డులో

స్థానిక జీవీఎంసీ 43వ వార్డులో సర్గీయ ఎన్ టి రామారావువర్ధంతి వేడు కలు శుక్రవారం ఘనం గా నిర్వహించారు .వా ర్డు టిడిపి అధ్యక్షుడు శ రగడం రాజశేఖర్ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానికులు మహిళలు ఉత్సాహంగా పా ల్గొని ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు .ఈ కార్యాక్రములో కె వెంకటరావు , పెంటకోట ఈశ్వరరావు మల్ల శంకర్ రావు కె లావణ్య , స్థానికులు మహిళలు పాల్గొన్నారు .

మధురవాడలో...



జీవీఎంసి నాలుగో వార్డు పరిధి పోతిన మల్లయ్య పాలెంలో జరిగిన స్వర్గీయ డా నందమూరి తారక రామారావు గారి 23 వ వర్ధంతి కార్యక్రమం వార్డు అధ్యక్షులు మన్యాల సోంబాబు సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి పొలిశెట్టి నాగేశ్వరరావు, అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు , అర్బన్ జిల్లా ఆర్గనైసింగ్ సేకరిట్రీ బోయి శ్రీను , అర్బన్ జిల్లా కార్యదర్శి పోతిన ప్రసాద్,అర్బన్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తెర్ల నాగేశ్వరరావు, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ద్వారాపు రెడ్డి కృష్ణ , సోడిపిల్లి నారాయణ, 4వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు లోడగల జానికి రామ్ పాల్గొన్నారు.

అగనంపూడిలో...



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నం దమూరి తారక రామా రావు 23వ వర్ధంతి వేడుకలు అగనంపూడి రాజీవ్‌నగర్ వద్ద శుక్రవారం ఘ నంగా నిర్వహించారు. ఈ సం దర్భం గా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయ కులు నల్లూరి సూర్య నా రాయణ, గల్లా రాజు, మామిడి నాయుడు, బలిరెడ్డి నాగేశ్వరావు, సింగి డి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

48 వార్డు లో



48 వార్డు ప్రకాశ్ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యలయంలో తెలుగుదేశం వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామరావు 23 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ విశాఖ పట్నం అర్బన్ అదికారి ప్రతినిధి పెంటకోట అప్పలనాయుడు అధ్వర్యంలో పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే పి గణబాబు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేచి నివాళ్లు అర్పించారు అనంతరం రామకృష్ణ పురం పెట్రోల్ బంక్ వద్ద ఎన్టీఆర్ విగ్రహనికి పశ్చిమ నియోజక వర్గఎమ్మెల్యే పి గణబాబు పూలమాల వేచి నివాళ్లు అర్పించారు ఈ కార్యక్రమంలో 48 వార్డు తెలుగుదేశం పార్టీ అద్య క్షుడు కొరిబిల్లి రాము 48 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జైశంకర్ జన్మ భూమి కమిటీ డేవిడ్ చిన్నారి రాజబాబు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు

47వ శ్రీహరిపురం ములగాడలో



జీవీఎంసీ 47వ శ్రీహరిపురం ములగాడ లో శుక్రవారం వార్డు తెదేపా అధ్యక్షులు వంశీకిషోర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు హజరయ్యారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీశ్రేణులు ఏర్పాటు చేసిన అన్నస మారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యకమ్రంలో 46వ వార్డు తెదేపా అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, పొట్టి మూర్తి, రేవళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మ 50వ అవ్యక్త దినోత్సవం



బ్రహ్మకు పుష్పమాల వేస్తున్న తిప్పల చినఅప్పారావు

గాజువాక, న్యూస్‌లీడర్: బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ప్రజాపిత బ్రహ్మ 50వ అవ్యక్త దినోత్సవాన్ని గాజువాకలో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మకుమారీ గాజువాక శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన వేడుకలను గాజువాక వర్తక సంఘం అధ్యక్షుడు తిప్పల చిన అప్పారావు ప్రారంభించారు. తొలుత ఆయన ప్రజాపిత బ్రహ్మ చిత్రప టాన్ని పుష్పమాలతో ఆలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రపంచశాంతిని కాంక్షించి బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యా లయాన్ని మౌంటు ఆబులో స్థాపించిన మహోన్నత వ్యక్తి బ్రహ్మ అన్నారు. సంపూర్ణ జ్ఞానం, ధ్యానంతో కూడిన మానవ సమాజ నిర్మాణమే ధ్యేయం గా ఆయన పనిచేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో సమాజాన్ని నడిపిం చాల్సిన బాధ్యత బ్రహ్మకుమారీలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది శంకర్‌రెడ్డి, బికె సింధు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామం జాతరలో సంక్రాంతి సంబరాలు

మధురవాడ న్యూస్ లీడర్: సంక్రాంతి పండుగ తెలుగువారి ఇండ్ల లోగిళ్లలొ గొబ్బెమ్మలతో అలంకరించడం సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానించడం కుటుంబ సభ్యులందరూ కలిసి కష్టాలను మరిచి సంతోషంగా ఉండే రోజు సంక్రాంతి అన్నారు. ఐదవ వార్డు టిడిపి అధ్యక్షులు పిల్లా నరసింగ రావు మాట్లాడుతూ ప్రతియేటా కార్యక్రమాలు నిర్వహిస్తూ బాల ప్రజలను ఒకే వేదిక మీదకు తెచ్చి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం ఆనందించవలసిన విషయం అన్నారు. శిల్పారామం విశ్వనాధ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు శిల్పారామం తమ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఐదు రోజుల పాటు వివిధ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందించిన అనంతరం జాతీయస్థాయిలో జిమ్నాస్టిక్ లో బంగారు పతకాలు సాధించి న జాహ్నవి రాజ్, తైక్వాండోలో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన పూర్ణిమను, కూచిపూడి శాస్త్రీయ న ృత్యాలకు దర్శకత్వం వహిస్తూ ఎంతో మంది కళాకారులను తీర్చిదిద్దిన మురళి ని సందర్భంగా సన్మానించారు.



ఈకార్యక్రమంలో నాట్య మండలి కార్యదర్శి బి ఆనందరావు, అర్దంకి ఈవెంట్స్ అధినేత ధరణి క ృష్ణ బాలు పాత్ర, సీనియర్ పాత్రికేయులు పెంటయ్య పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పంచే ప్రేమ ఆప్యాయతలే ఆస్థులు




గాయపడిన బాలకను పరామర్శిస్తున్న సీఆర్‌పీఎఫ్ సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పిల్లలకు తల్లిదండ్రులు పెంచే ప్రేమ ఆప్యాయతలే విలువైన ఆస్థులని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్‌దామోదరరావు అన్నారు. ఇటీవల వెంకటాద్రినగర్‌లో తల్లి సుజాత, సవతితండ్రి కిరణ్‌కుమార్ చేతిలో తీవ్రంగా గాయపడి కెజిహెచ్‌లో చికిత్సపొందుతున్న పదకొండేళ్ల బాలికను పరామర్శించారు. ఈ నేపధ్యంలో పిల్లలవైద్య నిపుణులు పి వేణుగోపాల్, సూపరింటెండెంట్ ఎల్ అర్జున్, ఆర్ఎంఓ కెఎస్ఎల్‌జీ శాస్త్రిలనుంచి బాలిక ఆరోగ్య పరిస్థితిపై విచారణ చేసారు. వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యంఅందిస్తున్నట్టు వైద్యులు తెలియజేసారు. అనంతరం సీఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ తల్లి, సవతి తండ్రి బెయిల్‌పై వచ్చాక బాలికకు ప్రాణహాని ఉన్నందున, వారిబంధువులను ప్రభుత్వ అధికారులు ఒప్పించి ప్రభుత్వ హోంలో ప్రవేశం కల్పించేట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. బాలికను పరామర్శించిన వారిలో వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కె.పద్మావతి పాల్గొన్నారు.

వీజేఎఫ్ నార్ల భవన్‌కు లిఫ్ట్ మంజూరు

జర్నలిస్టుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం
రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి సత్కారం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ పూర్తిస్థాయిలో కృషి జేస్తుందని, జర్నలిస్టుల అభ్యున్నతికి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని రాజ్యసభసభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం విజయసాయిరెడ్డిని విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలను విజయసాయిరెడ్డి వద్ద ప్రస్తావించారు. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌కు లిఫ్ట్ సదుపాయం ఉందని సీతమ్మధారలో ఉన్న నార్ల వెంకటేశ్వరభవన్ (విజెఎఫ్ వినోద వేదిక)కు లిఫ్ట్ ఏర్పాటుచేసేందుకు సహకరించాలని కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ నార్లవెంకటేశ్వరరావు భవన్‌కు తక్షణమే లిఫ్ట్ సదుపాయం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అదే విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హౌసింగ్ వంటి అంశాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికే గుర్తించినట్టు ఆయన తెలిపారు.తమ ప్రభుత్వం ఏర్పాటు అయితే జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు అండగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ



విజయసాయి రెడ్డిని సత్కరిస్తున్న వీజేఎఫ్ సభ్యులు

సందర్భంగా విజెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్.దుర్గారావు మాట్లాడుతూ ఫోరం సభ్యుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, ప్రభుత్వం మంజూరుచేసిన పథకాలను సభ్యులకు అందే విధంగా చూస్తూ వారధిగా పనిచేస్తున్నామన్నారు. విద్య, వైద్యంతో పాటు క్రీడలు, పండుగల నిర్వహణ కూడా చేపడుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగ విజెఎఫ్ పాలకవర్గం విజయసాయిరెడ్డిని ఘనంగా సత్కరించింది. 2019 క్యాలెండర్‌లో పొందుపరిచిన అంశాలను వివరించి ఆయన చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజుపట్నాయక్, జాయింట్ సెక్రెటరీ దాడి రవికుమార్, పాలకవర్గ సభ్యులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యూటర్న్. మళ్లీ. మళ్లీ

ఎన్నిమాటలు చెప్పాడు.. ఎన్ని కథలు వివరించాడు... కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ఏర్పడాల్సిన ఆవశ్యకత గురించి కనీసం కాంగ్రెస్ వాళ్లు చెప్పలేని స్థాయిలో చెప్పాడు చంద్రబాబు నాయుడు. ఢిల్లీ వరకూ వెళ్లి బాబు ఈ మాటలన్నీ చెప్పాడు. ఔరా.. అనుకుంది జాతీయ మీడియా కూడా! కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూటమిని ఏర్పాటు చేస్తామని.. ఆ కూటమి లోకి అన్ని పార్టీలనూ తనే తీసుకొస్తున్నట్టుగా చంద్రబాబు నాయుడు అప్పుడు ఢిల్లీ వరకూ వెళ్లి చెప్పుకున్నాడు..అయితే ఇప్పుడు బాబు తీసుకున్న మరో యూటర్న్ తో జాతీయ మీడియా కూడా ఆశ్చర్యపోతోంది. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉండదని చంద్రబాబునాయుడు పార్టీ అంటోందని జాతీయ మీడియా వర్గాలు బోలెడన్ని ఆశ్చర్యార్థకాలతో వార్తలు రాస్తున్నాయి.అఖిలేష్ యాదవ్, మాయవతి పార్టీల తర్వాత కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉండదని చెబుతున్న పార్టీగా తెలుగుదేశం నిలుస్తోందని జాతీయ మీడియా వర్గాలు విశ్లేషిస్తూ ఉన్నాయి. ఈ విషయంలో తాము తెలుగుదేశం పార్టీ నేతలతో సంప్రదించగా.. కాంగ్రెస్ తో లోక్ సభ ఎన్నికల్లో పొత్తు ఉండదని వారు స్పష్టతను ఇచ్చారని నేషనల్ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.ప్రత్యేకించి ఏపీలో కాంగ్రెస్ మీద వ్యతిరేకత ఉందని వారు వ్యాఖ్యానించారని.. అందుకే కాంగ్రెస్ తో లోక్ సభ ఎన్నికల్లో పొత్తు ఉండదని వారు పేర్కొన్నట్టుగా కథనాలను ఇస్తున్నాయి సదరు మీడియా సంస్థలు.ఏపీలో ఇరుపార్టీల పొత్తు వద్దు అని చంద్రబాబు నాయుడు రాహుల్ తో చెప్పాడని తెలుస్తోంది. పొత్తు వల్ల ప్రయోజనం ఉండదని తెలంగాణ ఎన్నికలతో తేలిపోయిందని రాహుల్ కు వివరించాడట బాబు. తెలంగాణలో పొత్తు పెట్టుకుని దెబ్బతిన్నాం.. ఏపీలో పొత్తు లేకుండా వెళ్దామని చంద్రబాబు నాయుడు రాహుల్ కు సూచించినట్టుగా తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశంతో పొత్తులేకుండా పోటీచేయడం వల్లా.. ఆ పార్టీ సొంతంగా పోటీచేస్తే.. ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా చీలుతుందని.. అది తెలుగుదేశం పార్టీకి ప్రయోజనం అవుతుందని, తెలుగుదేశం బాగుపడితే అది ఢిల్లీలో కాంగ్రెస్ కే మేలు అవుతుందని రాహుల్‌కు తన ప్రయోజనాలకు అనుకూలమైన విశ్లేషణలు వినిపించాడట చంద్రబాబు నాయుడు.బాబు చెప్పిన దానికి తలూపడం మించి రాహుల్ కూడా ఏం చేయలేని స్థితి. కాదు పొత్తు కావాలని పట్టుబడితే బాబు కూడా ఎక్కడ దూరం అవుతాడో అనే భయం రాహుల్ కు ఉండనే ఉంది. దీంతో.. బాబు చెప్పిన దానికి రాహుల్ ఒప్పుకోక తప్పడం లేదని తెలుస్తోంది. ఒకవేళ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో చంద్రబాబుకు పొత్తు వర్కవుట్ అయి ఉంటే.. ఏపీలో కాంగ్రెస్ కు ఖాయంగా ప్రాధాన్యతను ఇచ్చేవారడనంలో ఆశ్చర్యం ఏమీలేదు.అయితే తమ పొత్తును అక్కడి జనాలు తిరస్కరించడంతో.. ఆ ప్రభావం ఏపీపై గట్టిగా పడుతుందని గ్రహించి బాబు కాంగ్రెస్‌కు దూరం అవుతున్నాడని ఆ కథనాల్లో విశ్లేషిస్తున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూటమి అని హడావుడి చేసిన బాబు ఇలా యూటర్న్ తీసుకోవడం మాత్రం విశేషమే అని ఆ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. అయినా బాబుకు యూటర్న్ లు కొత్తా ఏమిటి?

కేసీఆర్ ఆంధ్రులని అవమానించే మాట్లాడి ఉండవచ్చు. కానీ, అవి ఉద్యమ సమయంలో మాట్లాడిన మాటలు. తెలంగాణ సాధించి ఆయన 2014లో ముఖ్య మంత్రి అయ్యాక అప్పటివరకు ఉన్న భయాలేవీ లేకుండా తెలంగాణలో స్థిరపడ్డ సీమాంధ్ర ప్రజలు సంతోషంగా ఉంటున్నారు. అందుకే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో వారంతా టీఆర్ఎస్ వైపే ఉన్నారు. ఇక, కేసీఆర్ కాళ్ల మీద జగన్ పడి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారనేది టీడీపీ చేస్తున్న మరో విమర్శ. అయితే, జగన్ ఇంటికి కేటీఆర్ వచ్చారు కానీ.. జగన్ వారి వద్దకేమీ వెళ్లలేదు. పైగా ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ స్వయంగా జగన్‌తో చర్చించేందుకు ఆంధ్ర ప్రదేశ్‌కి రానున్నారు. ఇక్కడ ఆంధ్రుల ఆత్మగౌరవం పెరుగుతుంది కానీ తగ్గేదేం ఉందనేది వైసీపీ సర్కిల్స్ వాదన. పోలవరం మీద కవిత కేసు వేసింది వాస్తవమే కావచ్చు. అదే సమయంలో కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుపై చంద్రబాబు కూడా అభ్యంతరాలు తిలిపిన మాట కూడా వాస్తవమే అయి ఉండొచ్చు. ఏదైనా కోర్టుల ద్వారా లేదా ఉద్రిక్తతలతో సమస్యలు పరిష్కారం కావు. సామరస్యంగానే పరిష్కరించుకోవాలి. ఈ లెక్కన మరో ఐదేళ్ల పాటు తెలంగాణకు కేసీఆరే ముఖ్యమంత్రి. ఆయనతో చంద్రబాబుకు పొసగటం లేదు. ఈ సమయంలో జగన్ కేసీఆర్ తో సఖ్యతగా ఉంటే రేపు ఆయన అధికారంలోకి వచ్చినా రాష్ట్రానికి అంతోఇంతో మేలు చేసేదే కానీ కీడు చేసేదేం ఉండదు. ఏపీ ప్రజలు ఈ విషయం ఆలోచిస్తే చంద్రబాబుకే ఇబ్బంది తప్పదు. ఇక, ప్రత్యేక హోదాకు టీఆర్ఎస్ అనుకూలం అని కేటీఆర్‌తో జగన్ మరోసారి చెప్పించారు. ఇప్పటివరకు ఉన్న అంచనాల ప్రకారం నరేంద్ర మోదీకి కేంద్రంలో కొన్ని సీట్లు తగ్గినా ఆయనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తారనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ అదే జరిగితే ప్రత్యేక హోదా కోసం మళ్లీ ఆంధ్రప్రదేశ్ ఎంపీలు పోరాడక తప్పదు. ఇదే పరిస్థితి గనుక వస్తే టీఆర్ఎస్ మద్దతు ఏపీ ఎంపీలకు ఉంటే అదే కచ్చితంగా అదనపు బలమే అవుతుంది. మొత్తానికి, కేసీఆర్, జగన్ కలిసి ఆంధ్రాకు ద్రోహం చేస్తున్నారంటే ప్రజలు పెద్దగా నమ్మే అవకాశం లేదంటున్నారు.

ఈ కాంబినేషన్ హిట్టేనా..!

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు తారా స్థాయికి చేరుతున్నాయి. మీరు వారితో కుమ్మక్కయ్యారంటే మీరు వీరితో కుమ్మక్కయ్యారంటూ కొత్త తరహా రాజకీయాలను అవలంబిస్తున్నారు. తాము చేస్తే ఒప్పు.. ఇతరులు చేస్తే తప్పు అన్నట్లుగా పార్టీల వ్యవహారం తయారైంది. ఇక, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ భేటీతో ఈ తరహా ఆరోపణలు ఎక్కువయ్యాయి. భేటీ ప్రారంభానికి ముందు నుంచే టీడీపీ వైసీపీని కౌంటర్ చేయడం ప్రారంభించింది. ఇక, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ కూడా జగన్ పై ఆరోపణలు గుప్పిస్తున్నారు. కేసీఆర్ ఆంధ్రా ద్రోహి అని, ఆయన కాళ్ల వద్ద జగన్ పడి ఆంధ్రుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఆంధ్రా ద్రోహుల్లారా ఖబడ్దార్ అంటూ హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఎన్నికల్లో వేలుపెట్టిన చంద్రబాబును ఎదుర్కొనేందుకు టీఆర్ఎస్ ఎలాంటి వ్యూహాలను అమలు చేసిందో అదే వ్యూహాలను టీడీపీ ఏపీలో అవలంబిస్తోంది. అయితే, ఇక్కడ కొన్ని విషయాలను గమనించాల్సి ఉంటుంది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఆరోపణల్లో పస ఉండటం లేదు. పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఎంపీ కవిత కేసు వేశారని, కేసీఆర్ గతంలో ఆంధ్రులని అవమానించారని పలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే, చంద్రబాబు చేసిన ఓ తప్పిదంతో ఈ ఆరోపణల్లో తేలిపోతున్నాయి. ఐదు నెలల క్రితం హరికృష్ణ మరణించిన సమయంలో టీఆర్ఎస్, టీడీపీ కలిసి పనిచేయాలని చంద్రబాబు స్వయంగా కేటీఆర్ ను కోరారు. కేటీఆర్ అందుకు అంగీకరించ లేదు. దీంతో చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ తో కలిసిపోయారు. అయితే, కేసీఆర్ ఆంధ్రులను అవమానించింది, కవిత పోలవరంపై కేసు వేసింది అంతకు ముందే. మరి, ఇవన్నీ తెలిసి టీఆర్ఎస్ తో భేటీకి చంద్రబాబు ఎందుకు ప్రయత్నించారనే ప్రశ్నను వైసీపీ నేతలు లేవనెత్తుతున్నారు. ఇక, కేసీఆర్ ఆంధ్రులని



అవమానించే మాట్లాడి ఉండవచ్చు. కానీ, అవి ఉద్యమ సమయంలో మాట్లాడిన మాటలు. తెలంగాణ సాధించి ఆయన 2014లో ముఖ్యమంత్రి అయ్యాక అప్పటి వరకు ఉన్న భయాలేవీ లేకుండా తెలంగాణలో స్థిరపడ్డ సీమాంధ్ర ప్రజలు సంతోషంగా ఉంటున్నారు. అందుకే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో వారంతా టీఆర్ఎస్ వైపే ఉన్నారు. ఇక, కేసీఆర్ కాళ్ల మీద జగన్ పడి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారనేది టీడీపీ చేస్తున్న మరో విమర్శ. అయితే, జగన్ ఇంటికి కేటీఆర్ వచ్చారు కానీ.. జగన్ వారి వద్దకేమీ వెళ్లలేదు. పైగా ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ స్వయంగా జగన్ తో చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్ కి రానున్నారు. ఇక్కడ ఆంధ్రుల ఆత్మగౌరవం పెరుగుతుంది కానీ తగ్గేదేం ఉందనేది వైసీపీ సర్కిల్స్ వాదన. పోలవరం మీద కవిత కేసు వేసింది వాస్తవమే కావచ్చు. అదే సమయంలో కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుపై చంద్రబాబు కూడా అభ్యంతరాలు తిలిపిన మాట కూడా వాస్తవమే అయి ఉండొచ్చు. ఏదైనా కోర్టుల ద్వారా లేదా ఉద్రిక్తతలతో సమస్యలు పరిష్కారం కావు. సామరస్యంగానే పరిష్కరించుకోవాలి. ఈ లెక్కన మరో ఐదేళ్ల పాటు తెలంగాణకు కేసీఆరే ముఖ్యమంత్రి. ఆయనతో చంద్రబాబుకు పొసగటం లేదు. ఈ సమయంలో జగన్ కేసీఆర్‌తో సఖ్యతగా ఉంటే రేపు ఆయన అధికారంలోకి వచ్చినా రాష్ట్రానికి అంతోఇంతో మేలు చేసేదే కానీ కీడు చేసేదేం ఉండదు. ఏపీ ప్రజలు ఈ విషయం ఆలోచిస్తే చంద్రబాబుకే ఇబ్బంది తప్పదు. ఇక, ప్రత్యేక హోదాకు టీఆర్ఎస్ అనుకూలం అని కేటీఆర్‌తో జగన్ మరోసారి చెప్పించారు. ఇప్పటివరకు ఉన్న అంచనాల ప్రకారం నరేంద్ర మోదీకి కేంద్రంలో కొన్ని సీట్లు తగ్గినా ఆయనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తారనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ అదే జరిగితే ప్రత్యేక హోదా కోసం మళ్లీ ఆంధ్రప్రదేశ్ ఎంపీలు పోరాడక తప్పదు. ఇదే పరిస్థితి గనుక వస్తే టీఆర్ఎస్ మద్దతు ఏపీ ఎంపీలకు ఉంటే అదే కచ్చితంగా అదనపు బలమే అవుతుంది. మొత్తానికి, కేసీఆర్, జగన్ కలిసి ఆంధ్రాకు ద్రోహం చేస్తున్నారంటే ప్రజలు పెద్దగా నమ్మే అవకాశం లేదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కేసీఆర్ తో పొత్తుకు ప్రయత్నం చేసిన విషయాన్ని చంద్రబాబు స్వయంగా ఒప్పుకున్నారు. అది కుదరక రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ తో కలిశారని ప్రజల్లోకి వెళ్లింది. ఇక, బీజేపీ ఆధ్వర్యంలో కేసీఆర్, జగన్ తో పాటు అసదుద్దీన్ కూడా పనిచేస్తున్నారంటున్నారు. మొన్నటివరకు పవన్ కళ్యాణ్ పేరు కూడా చెప్పినా ఇప్పుడు ఆయనను మినహాయించారు. అయితే, దశాబ్దాలుగా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న అసదుద్దీన్ ఓవైసీ బీజేపీతో కలిశారంటే ఎవరు నమ్ముతారో చూడాలి. కేసీఆర్ కూడా బీజేపీని తీవ్రంగా విమర్శిస్తున్నారు కానీ మోదీతో వ్యక్తిగత వైరం పెట్టుకోలేదు. అందుకే అభివృద్ధి కార్యక్రమాల కోసం నేరుగా ప్రధానిని కలవగలుగుతున్నారు. ఒక ముఖ్యమంత్రిగా ఆయన వ్యూహం సరైనదే. అంతమాత్రానికే బీజేపీతో కుమ్మక్కు కావడం సరికాదంటున్నారు విశ్లేషకులు. ఇక, ఎన్నిలకు ముందు జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని టీడీపీ నేతలు అంటున్నారు. అదే నిజమైతే టీడీపీకి అంతకంటే అదృష్టం ఇంకేముంది. టీడీపీ చంకలు గుద్దుకోవాలి కానీ ఒకరి తర్వాత ఒకరు మీడియా ముందుకొచ్చి ఎందుకు తీవ్రస్థాయిలో మాట్లాడుతున్నారనేది వైసీపీ నాయకుల ప్రశ్న.

మానవ ధర్మాలు

బాల్యంలో విద్యను అభ్యాసంచేయాలి. వనంలో సంసారం చేయాలి. ముసలితనంలో మునిలాగా జీవించాలి. తనువు త్యజించేటపుడు యోగంలో ఉండాలి అంటాడు కాళిదాసు మహాకవి. ఈ నాలుగు విషయాలు చతురాశ్రమాలకు అనుబంధంగా ఉన్నాయి. ఈ దేశంలో సనాతనకాలం నుండి అయిదు సంవత్సరాల వయస్సపుడే గురుకులానికి పంపే సంప్రదాయం ఉంది. గురుకుల ప్రవేశం పొందిన విద్యార్థి గురువు దగ్గర 'పరిప్రశ్నేన సేవయా' అన్నట్లు సేవతో పరిప్రశ్న వేయాలి. ఆయుర్వేదం, జ్యోతిషం. వ్యవసాయం, యోగం, ఖగోళం, రసశాస్త్రం, శిల్పం, కవిత్వం, నాట్యం, చిత్రలేఖనం, నౌకాశాస్త్రం, అశ్వశాస్త్రం, గజశాస్త్రం, పశు విజ్ఞానం వంటి సమాజోపయోగమైన విద్యలు ఆ గురుకులంలో నేర్పేవారు. అక్కడ కులభేదం లేదు. పేద, ధనిక తేడా లేదు. అందుకు శ్రీకృష్ణ, కుచేలులిద్దరూ సాందీపుని దగ్గర విద్య నేర్వడమే మనకు ఉదాహరణ. ప్రపంచం బట్టకట్టకముందే మన దేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలున్నాయి. ప్రపంచంలోని నాగరిక మతాలు అజ్ఞానంతో తిరుగుతున్నపుడే భారతీయులు ఈ విద్యల్ని నేర్చి వాటిపై శాస్త్రాలు రచించారు. అలాంటి భారత విద్యావేత్తలైన ఋషులు బాల్యంలో విద్యాభ్యాసం చేయమన్నారు. చిన్నవయసులోనే నిర్మలమైన మనస్సుతో విధ్యాభ్యాసం చేస్తే ధారణ బాగా కుదురుతుంది. బాల్యంలో మనస్సు 'నల్లబల్ల'లా ఉంటుంది. అప్పుడు ఏం రాస్తే అది నిలబడిపోతుంది. అందుకే బాల్యంలో విద్యాబ్యాసం చేయమన్నారు. అది ఒకరకంగా బ్రహ్మచర్యాశ్రమమే. వనంలో వనిషి శరీరం పరిపక్వత సాధిస్తుంది. శరీరంలోని చైతన్యం పరుగెత్తుతుంది. లైంగిక వాంఛ మొదలౌతుంది. అది వైవాహిక జీవితానికి సిద్ధవౌతుంది. కాబట్టి గృహస్థ ఆశ్రమం స్వీకరించాలి. తన వంశాన్ని వృద్ధి చేయాలి. మానవ సమాజాన్ని నిలపాలి. తన కుటుంబ బాధ్యతతోపాటు సామాజిక బాధ్యతను కూడా పూర్తిచేయాలి. గృహస్థుడు 'తంగేటి చెట్టుపై ఉన్న తేనెపట్టు' వంటివాడంటారు. అతడు సమాజంలోని అభాగ్యులకు, అనాథలకు, నిర్బలులకు చేరువగా ఉండాలి. సమాజంలో రుగ్మతలను రూపుమాపడంలో కీలకపాత్ర వహించాలి. అతనొక్కడే ఒంటరిగా కొన్ని పనులు చేయలేడు. కాబట్టి అతని వెంట పరివారం ఉండాలి. ఆ పరివారాన్ని సామాజికదృష్టితో చక్కగా నడిపిస్తే సమాజహితం జరుగుతుంది. వనంలో తనలో ప్రవహించే కోర్కెల ధరలన ధార్మికదృష్టి అనే అడ్డుకట్టలో సమాజంలోకి మెల్లగా ప్రవేశించాలి. అందుకే వయస్సులో సంసారం చేయాలని అంటే కుటుంబ జీవనం సాగించాలని ఉద్బోధించారు. వార్థక్యం వచ్చేసరికి వానప్రస్థాశ్రమాన్ని స్వీకరించాలి. అంటే మునివృత్తిలో జీవించాలి. దైవిక విద్యను ఉపాసించాలి. దైవమార్గం గురించి చింతించాలి. శరీరాన్ని మనస్సును సాధనవైపు మళ్లించాలి.

శాస్త్రాల్లో చెప్పినట్లు మోహసాధనకు సిద్ధం కావాలి. అందుకు కావలసిన ఏర్పాట్లు జరగాలి. మహాభారతంలో యుద్ధం తర్వాత ధృతరాష్ట్రుడు వానప్రస్థానికి వెళ్తాడు. అంతవరకు నిర్వర్తించిన సంసార బాధ్యతలను తన కుమారులకో, కుమార్తెలకో వదలిపెట్టి భగవన్మార్గాన్ని అన్వేషించాలి. తద్వారా అంత్యకాలంలో తాను చేసే మోక్షసాధనకు అది ఉపకరిస్తుంది. వానప్రస్థాశ్రమంలో సాధకునిగా స్థిరపడి అంత్యకాలంలో యోగం ద్వారా శరీరాన్ని వదలిపెట్టాలి. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనేవి అష్టాంగాలు. అందులో కూడా ఆసన, ప్రాణాయామాలే యోగం అంటుంటాం.

దిన ఫలాలు

శనివారం -19-1-2019

మేషం: కొనుగోళ్ళు, అమ్మకాలను కొనసాగిస్తారు. రాజకీయ నాయకులతో మిత్రుత్వం ఏర్పడుతుంది. ముఖ్య విషయాలలో గోప్యతను పాటించకపోతే నష్టం కలుగుతుంది.

వృషభం: ఆదాయ, వ్యయాలలో సమతుల్యతను సాధించడం కోసం కసరత్తును ప్రారంభిస్తారు. కాకతాళీయ పరిచయాలు లాభిస్తాయి. ఉద్యోగ, వ్యాపారోన్నతి సూచన.

మిథునం: వినోద కార్యక్రమాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. గృహ అవసరాలపై దృష్టి సారిస్తారు. అదృష్టానికి మించింది లేదని దృఢంగా నిశ్చయించుకుంటారు.

కర్కాటకం: వృత్తి, వ్యాపారాలపరంగా మరింతగా అభివృద్ధిని సాధించడానికి నిపుణులతో చర్చలు సాగిస్తారు. శుభవార్తలను వింటారు. ఆస్థి వివాదాలను కొలిక్కివస్తాయి.

సింహ: పొదుపును పాటిస్తారు. శత్రువర్గానికి సంబంధించిన కీలకమైన రహస్యాలు తెలియవస్తాయి. క్రయవిక్రయాలలో మధ్యవర్తిత్వానికి తావివ్వకండి.

కన్య: గృహాలు, భూములకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. పార్ట్ టైం జాబ్ వర్క్‌లను సంపాదించుకో గలుగుతారు. సామాజిక అంశాలు ఆలోచింప చేస్తాయి.

తుల: ఆకస్మిక ప్రయాణ సూచన. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలను అందుకుంటారు. కార్యాలయాలలో మరింత అనుకూ లతను సాధించుకోగలుగుతారు. సమయానికి ఆహారం తీసుకుంటారు.

వృశ్చికం: ఆధ్యాత్మిక భావాలు అధికంగా కలిగి ఉంటారు. సందర్భాన్ని బట్టి అభిప్రాయాలు మార్చుకుంటూ పనులను చక్కదిద్దుకోగలుగుతారు. మీ ఆధిక్యతను ప్రదర్శిస్తారు.

ధనుస్సు: మీరు చేసే ప్రయత్నాలలో మూడింతలు సఫలత సాధిస్తారు. సంగీత వాయిద్యాలను కొనుగోలు చేసే సూచనలు. జీవితభాగస్వామి సంప్రదించి సలహాలను పాటిస్తారు.

మకరం: పేరుప్రఖ్యాతలను కలిగి ఉంటారు. అవివాహి తులకు వివాహయోగ సూచన. ఆరోగ్యపరంగా స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు.స్వల్ప ధనలాభ సూచన.

కుంభం: పదునైన వస్తువులకు దూరంగా ఉండండి.. హోదాలు, పదవులు కలిగిన వారితో చెలిమి ఏర్పడుతుంది. ఆర్థికస్థితిగతులు అనుకూలంగా ఉంటాయి.

మీనం: అపరిష్కృతంగా ఉన్న సమస్యల కోసం పరిష్కార మార్గాలు లభిస్తాయి. అచంచలమైన కృషి పట్టుదల వలన కార్య సాఫల్యత ఏర్పడుతుంది. ప్రశాంతంగా ఉంటారు.

విధి కలిపిన బిడ్డలు!




ఇదో విచిత్ర సంఘటన. విధి కలిపిన పేగు బంధం. సినిమా కథను తలపించే ఈ సంఘటన అమెరికాలో జరిగింది. ఓ తల్లి మానవత్వం ఇద్దరు చిన్నారులను ఒకేచోటికి చేర్చింది. ఆ యాదృశ్చికమైన సంఘటన ఏంటో తెలుసా?

ఈమె పేరు కాటీ పేజ్. అమెరికాలోని కొలొరా డోలో ఉంటుంది. 30 యేండ్ల ఈవిడ భర్తతో విడాకు లు తీసుకుంది. అయితే ఈమెకు పిల్లలు లేరు. 11 నెలల క్రితం ఓ బాబును దత్తత తీసుకుంది. అతనికి గ్యారీసన్ అని పేరు పెట్టింది. ఆ తర్వాత మరో బేబీని దత్తత తీసుకొని ఇద్దరినీ సొంతబిడ్డల్లా చూసుకుం టుంది. అయితే.. రెండు వారాల క్రితం ఆమెకు ఓ అనాథ శరణాలయం నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ఆడపిల్లను దత్తత తీసుకుంటావా? అనేది దాని సారాంశం. నలుగురి బిడ్డలను దత్తత తీసుకోవాలని ఆశతో ఉన్న కాటీ పేజ్.. సరేనని సమాధానం ఇచ్చిం ది. అక్కడికి వెళ్లి.. ఆ పాపను దత్తత తీసుకొని హన్నా అని పేరు పెట్టింది. అయితే, చట్టబద్ధంగా నిర్వహిం చాల్సిన కార్యక్రమాల కోసం కన్నతల్లి ఎవరనేది ఆరా తీయడం మొదలు పెట్టింది కాటీ. అప్పుడే గ్యారీసన్, హన్నా తల్లి ఒక్కరే అని గుర్తించింది. వెంటనే కన్నతల్లి చిరునామా వెతికి..

ఆమెను కలుసుకున్నది కాటీ పేజ్. ఆమె కన్న బిడ్డలిద్దరూ తన దగ్గర క్షేమంగా ఉన్నారని చెప్పింది. ఆ వార్త విని కన్నతల్లి చాలా సంతోషిం చింది. అయితే ముచ్చటగా మూడో బిడ్డను కూడా కనివ్వాలని కోరింది కాటీ పేజ్. ఈ విషయాన్ని, పిల్లల ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేసింది కాటీ. విధి కలిపిన ఈ చిన్నారులను సోషల్ మీడియా వేదికగా పలువురు దీవిస్తున్నారు.

చరిత్రలో ఈరోజు -19



1736 : ప్రఖ్యాత శాస్త్రవేత్త. ఆవిరి యంత్రంతో ప్రాముఖ్యత పొందిన జేమ్స్ వాట్ జననం.(మ.1819)

1918 : తెలుగు పండితుడు, రచయిత, వక్త మరియు విమర్శకుడు వావిలాల సోమయాజులు జననం.

1920: ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి జేవియర్ పెరేజ్ డిక్యుల్లర్ జననం.

1946 : అమెరికా గాయని, పాటల రచయిత, రచయిత, బహుళ పరికరాల వాద్యకారిణి, నటి మరియు దాత డాలీ పార్టన్ జననం.

1990 : ప్రఖ్యాత భారతీయ ఆధ్యాత్మిక బోధకుడు ఓషో మరణం.(జ.1931)


దేవేంద్రనాథ్ టాగోర్ (మే 15 1817 - జనవరి 19 1905) హిందూ తత్వవేత్త మరియు బ్రహ్మ సమాజంలో మత సంస్కర్త. ఈయన హిందూ మత సంస్కరణానిక కృషిచేశరు. 1848 లో బ్రహ్మో మతం స్థాపించిన వ్యక్తి.

1905 : భారత తత్వవేత్త దేవేంద్రనాథ్ ఠాగూర్ మరణం.(జ.1817) దేవేంద్రనాథ్ ఠాగూర్ బెంగాల్ నందు శ్రీలైదాహాలో జన్మించారు. ఆయన తండ్రి ద్వారకానాథ్ ఠాగూర్. దేవేంద్రనాథ్ వంశస్తులు తరతరాలుగా స్థితిమంతులే కాక ఉన్నత విద్యావంతులు, వారి రంగాల్లో నిపుణులూ కూడా అయివున్నారు. ఆ క్రమంలోనే దేవేంద్రనాథ్ ఠాగూర్ తండ్రి ద్వారకానాథ్ ఠాగూర్‌ను ప్రిన్స్ బిరుదుతో వ్యవహరించే వారు. ద్వారకానాథ్ ఠాగూర్ ఆనాటి వంగదేశంలో సంస్కర్తగా, మతకర్తగా ప్రఖ్యాతుడైన రాజా రామ్మోహనరాయ్‌తో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆయన సంస్కరణాభిలాషను, హిందూమత ఔన్నత్య చింతననూ ద్వారకానాథ్ అభినందించేవారు.

రామమోహనరాయ్ ప్రారంభించిన బ్రహ్మ సమాజంపై సమాజంలోని నలువైపులా ఆరోపణలు, వ్యతిరేకత ప్రారంభమైన రోజుల్లో ద్వార కానాథ్ బ్రహ్మసమాజానికి, రామ్మోహనరాయ్‌కీ ప్రధాన సహాయకునిగా ఉండేవారు. ఠాగూరు కుటుం బపు జాగీర్దైన జాకో సంకోలోని ఒక భవనంలో బ్రహ్మ సమాజపు మొదటి ప్రార్థనాలయాన్ని నిర్మించారు. దానికి ఆది బ్రాహ్మసమాజం అని పేరుపెట్టారు రామ్మోహనరాయ్. ఆపైన జొరా సంకోలో ఠాగూరు వంశస్థులందరూ బ్రహ్మసమాజీకులుగా మారారు. రామ్మోహనరాయ్ క్రైస్తవ మతప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు మిషనరీ పాఠశాలలకు ప్రతిగా ప్రారంభించిన విద్యాలయాల్లో కూడా ఠాగూర్ వంశస్థులే తొలి విద్యార్థులుగా చేరారు.

మహాభారతం

దుర్యోధనుని శల్య ప్రార్ధన



సూర్యోదయం అయింది. కురుక్షేత్రం వైపు సంగర ప్రస్థానాలు ప్రారంభమయ్యాయి. ఇరుపక్షాలు సంగ్రామ రంగాన్ని చేరుకున్నాయి. బృహస్పతి యుద్ధ తంత్రాన్ని అనుసరించి ధర్మరాజు దుర్జయ వ్యూహం రచించాల్సిందిగా ధృష్టద్యుమ్నుని ఆదేశించాడు. దుర్యోధనాదులకిది తెలిసి ఆ వ్యూహాన్ని సునాయాసంగా భేదించగల వేరొక వ్యూహాన్ని రూపొందిస్తే బాగుంటుందని ఆలోచిస్తూ కర్ణుని కోసం యుద్ధరంగాన ఎదురు చూడసాగారు. అంతలో అడుగో కర్ణుడు అన్నట్టుగా యుద్ధరంగంలోకి రానే వచ్చాడతను. దుర్యోధనుని సమీపించాడు."దాతా! ఎన్నాళ్ళగానో ఎదురు చూస్తోన్న క్షణం ఇది! అర్జునునితో యుద్ధం. చాలా ఆనందంగా ఉంది. ఈ రోజు అతనో నేనో తేలిపోతుంది. అర్జునుని నేను చంపడమో లేదంటే అతని చేతితో నేను మరణించడమో ఏదో ఒకటి జరగాలి. జరిగి తీరుతుంది. దేవేంద్రుడిచ్చిన శక్తి లేకుండా పోయింది. ఉండి ఉంటే బాగుండేది" అన్నాడు కర్ణుడు."దివ్యాస్త్ర శస్త్రాలు అర్జునుని దగ్గర కొల్లలుగా ఉండొచ్చు. కాని, శర ప్రయోగంలో కావల్సిన దృఢత్వం, లాఘవం అతనికి నా అంతగా లేవు. చూడిదిగో విజయ చాపం. ఇది నాకు పరశురామ గురుదేవులు అనుగ్రహించారు. దీంతో ఆ అర్జునుని అంతు చూస్తాను" అన్నాడు మళ్ళీ. ఆ మాటలకు దుర్యోధనుడు ఆనందించాడు."అయితే ఎక్కువ తక్కువలు లేకపోలేదు. నా విజయ చాపం, అర్జునుని గాండీవం సరిసమానాలే అయినా నా దగ్గర లేనిది, అతని దగ్గర ఉన్నదీ అక్షయతూణీరం. దాంతో పాటు అగ్నిదేవుడు ప్రసాదించిన రథం కూడా ఉంది అతని వద్ద. వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోయినా శ్రీకృష్ణుని సారథ్య శక్తి వల్ల అర్జునుని పరాక్రమం రెట్టింపు అవుతున్నది. ఆ రెట్టింపుని మనం నిలువరించాలంటే నా రథానికి సరయిన సారథి కావాలి. శల్య నరపతి సంగ్రామ చాతుర్యంలోనే కాదు, అశ్వ హృదయ విజ్ఞాన శక్తిలో కూడా ఎన్నదగిన వాడు. శ్రీకృష్ణుని కంటే అధికుడు. అతనిని నా రథానికి సారథిని చేయగలిగితే అర్జునుని అంతు చూడగలననడంలో అనుమానం లేదు" అన్నాడు కర్ణుడు.'

'శల్యుడు నా సారథి అయితే యుద్ధం ఎలా చేస్తానో మీరే చూడండి మహారాజా! అతను నా సారథి అయితే ఆ దేవతలను కూడా ఎదిరించగలను. అటువంటిది అర్జునుడొక లెక్కా" అన్నాడు మళ్ళీ. ఆలోచనలో పడ్డాడు దుర్యోధనుడు."బహూకరించండి మహారాజా! శల్యుణ్ణి నాకు సారథిగా బహూకరించండి. మీకు విజయాన్ని నేను బహూకరిస్తాను" దుర్యోధనుని చేతులు పట్టుకున్నాడు కర్ణుడు."సరే! శల్యుడు నీకు సారథి అవుతాడు. మాట ఇస్తున్నాను" అన్నాడు దుర్యోధనుడు. కర్ణుణ్ణి ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు."పద" అంటూ కర్ణుని తీసుకుని శల్యుని సమీపించాడు దుర్యోధనుడు."మద్రేశ్వరా! నాకొక వరాన్ని ప్రసాదించు" అడిగాడు దుర్యోధనుడు."కోరుకో" అన్నాడు శల్యుడు."అర్జునుని తుదముట్టించాలంటే నీ సహాయం కర్ణునికి కావాలి. అందుకని...నువ్వు కర్ణునికి రథసారథి కావాలి. ఇది నా ప్రార్ధన. ఇందుకు నువ్వు అనుమతించాలి" దుర్యోధనుని కోరికకు ఆశ్చర్యపోయాడు శల్యుడు. వినరానిది విన్నట్టుగా కళ్ళు పెద్దవి చేసుకుని చూడసాగాడు."మహారథికులు భీష్మ ద్రోణాచార్యులు అస్తమించడంతో యుద్ధం అయిపోయింది.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి స్వర్గీయ అన్న ఎన్టీ రామారావు అని ఎంపీ అవంతి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలో ఎన్టీఆర్ జంక్షన్‌లో ఎన్టీఆర్ 23వ వర్ధంతిని పురస్కరించుకొని ఎంపీ, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించాలనే ధ్యేయంతో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఢిల్లీ నడిబొడ్డున తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని అన్నారు. 54లక్షల మందికి వృద్ధాప్య, వితంతు పింఛన్లను రెండువేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, డాక్టర్ సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి, పలకా సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల రత్నకుమారి, గుత్తా ప్రభాకర్‌చౌదరి, బోడి వెంకటరావు, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, దాడి జగన్, కోట్ని రామకృష్ణ, తాడి రామకృష్ణ, మళ్ల రామకృష్ణ, వెదుళ్ల కనకారావు, గోల్డ్‌వాసు, బుద్ధ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేగివీధిలో... పట్టణంలో గవరపాలెం వేగివీధిలో స్వర్గీయ ఎన్టీఆర్ 23వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి అర్బన్ టీడీపీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేగి కృష్ణ, మారిశెట్టి శంకర్రావు, కర్రి మహాలక్ష్మినాయుడు, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా, నాయకులు

ఎన్టీఆర్ విగ్రహం వద్ద... స్వర్గీయ ఎన్టీఆర్ 23వ వర్ధంతిని పురస్కరించుకొని టీడీపీ నాయకులు, వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ కె.సత్యవతి రిక్షా కార్మికులకు, పేదలకు దుప్పట్లు, తువ్వాళ్లను పంపిణీ చేశారు. ఆటో కార్మికులకు ప్రథమ చికిత్స కిట్లను అందించారు.

23వ వార్డులో... విశ్వవిఖ్యాత నటసార్వభౌమా, పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు 23వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 23వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహానికి వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళీ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాపేటి సత్యనారాయణ, కొయిలాడ సత్యనారాయణ, దొడ్డి సూరి అప్పారావు, బుద్ధ జోగినాయుడు, విల్లూరి ప్రసాద్, పీలా నూకరాజు, పీలా శ్రీను, పీలా నాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యాలయం వద్ద... ఎన్టీఆర్ వైద్యాలయం వద్ద గల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి 23వ వర్ధంతి సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీవీ రమణ, కాండ్రేగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

కశింకోటలో... కశింకోట జాతీయ రహదారి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతులమీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రిక్షా డ్రైవర్లకు తువ్వాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు, ఆర్ఈసీఎస్ ఛైర్‌పర్సన్ మలసాల రమణారావు, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, మాజీ ఎంపీపీ పెంటకోట సుబ్బలక్ష్మి, వేగి గోపీకృష్ణ, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, పెంటకోట రాము, వేగి వెంకటరావు, ముప్పిడి అప్పారావు, పెంటకోట సత్యనారాయణ, బత్తిన భద్రం, వేగి రామరాజు, తాతీలు, తాకాశి కృష్ణ, మళ్ల లోవకృష్ణ, ఉగ్గిన రమణమూర్తి, మాజీ ఎంపీపీ నిమ్మదల త్రినాధరావు, కడిమిశెట్టి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో... స్వర్గీయ ఎన్టీఆర్ 23వ వర్ధంతిని తేదేపా నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ఎన్టీయార్ విగ్రహాలకు తేదేపా నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, గోకివాడ కోటేశ్వరరావు, వియ్యపు అప్పారావు, డొంకిన అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ నాగులాపల్లి సత్యనారాయణ, ఎంపీటీసీ మరిశా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో... తెలుగు రాష్ట్రాలు గర్వించదగ్గ వ్యక్తి దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ సృష్టికర్త నందమూరి తారక రామారావు అని పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కొనియాడారు. ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గండి ముత్యాలనాయుడు, శరగడం శంకర్రావు, గండి దేముడు, మిడతాడ మహాలక్ష్మినాయుడు, పీబీవీఎస్ఎన్ రాజు, గొండ సత్యారావు, కొటాన అప్పారావు, అక్కుబాబు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో... మాడుగుల బస్టాప్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పింఛన్లను రెండువేల రూపాయలకు పెంచినందుకు పింఛన్‌దార్లు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓంద్రు గంగమ్మ, వైస్ ఎంపీపీ గంగమ్మ, సీడీసీ ఛైర్మన్ మజ్జి తాతబాబు, మజ్జి రామారావు, పప్పుల అప్పలరాజు, ఉండూరు దేముడు, ఎస్.సన్యాసినాయుడు, వై.కాశీబాబు, త్రినాధ్, మధు, గండి శ్రీనివాసరావు, మరువాడ ఈశ్వరరావు, పి.సూర్యనారాయణ, వేగి రాంబాబు, ఎస్‌వీ కొండలరావు, సీఎల్ కళ్యాణి, చక్రవర్తి, మేడివాడ గంగరాజు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో... స్వర్గీయ అన్న ఎన్టీ రామారావు ఏ ఆశయంతో తెలుగుదేశంపార్టీని స్థాపించారో నేడు అదే పేద ప్రజల అభ్యున్నతికి తెలుగుదేశంపార్టీ పనిచేస్తుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. శుక్రవారం స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ఎలమంచిలిలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి రమాకుమారి, టీడీపీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి పిట్టా శ్రీను, ఆడారి శ్రీధర్, బుద్దాడు సురేష్, నాగిరెడ్డి శ్రీనివాస్, మళ్ల కొండబాబు, రమణ, పందూరి శ్రీనివాస్, గోపీ, పెంటయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోడవరంలో... చోడవరం మండలం గంధవరం గ్రామంలో ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చేతులమీదుగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పేదలకు ఎంపీ, ఎమ్మెల్యేల చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి మత్సరాజు, మండలపార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ సర్పంచులు పల్లా అర్జున్, వై.లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.


నర్సీపట్నంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నాతవరంలో.. నాతవరంలో శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 23 వ వర్ధంతి కార్యక్రమం వేడుకగా జరిగింది. ఎంపిపి శింగపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లాలం అబ్బారావు, మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, స్థానిక ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఇటంశెట్టి దివాణం, మండల కోఆప్షన్ సభ్యుడు చీపురుపల్లి కల్యాణరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇటంశెట్టి సీతారాం,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు యర్రా కాశీ, బంగారు సూరిబాబు,నాతవరం మండల సోషల్ మీడియా ప్రతినిధి శెట్టి గోపి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శెట్టి లోవ, గ్రామ కార్యకర్తలు పైల రమణ, రామారావు, శెట్టి సత్యనారాయణ, పారుపల్లి దాసు అపిరెడ్డి కొండబాబు తదితరులు పాల్గని నాతవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

చింతపల్లిలో.. చింతపల్లిలో శుక్రవారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీనాయకులు చల్లంగి లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయసాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాకవరపాలెంలో.. స్వర్గీయ నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పంచాయతీల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళ్లు అర్పించి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఎన్టీఆర్ యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వబ్బలరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నర్సీపట్నం రూరల్‌లో.. ఎన్టీఆర్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో రోడ్డు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి అయ్యన్న మాట్లాడుతూ యువతకు రామారావు జీవిత చరిత్ర తెలపడం కోసమే ఎన్టీఆర్ బయోపిక్‌ను బాలకృష్ణ చేశారన్నారు. కారణ జన్ముడు రామారావు ఆయనతో కలిసి ఆయన క్యాబినెట్‌లో కలిసి పని చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ తెలుగు జాతి తెలుగు ప్రజలు ఒక మంచి వ్యక్తిని కోల్పోయిన రోజు అని రాజకీయాలలో పెను మార్పు తెచ్చిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎం పిపి సుకల రమణమ్మ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్వామి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

కోటవురట్లలో.. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ వర్ధంతిని మండలంలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాట్నాలపాలెం బిసి కాలనీలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గవ్వా గోవిందరావు, ఆ పార్టీ నాయకులు పుత్రేవు సూర్యారావు, పి.బాబ్జి, బత్తుల శ్రీను, దాసరి వెంకట్రావు పాల్గొన్నారు.

20న జనసేనపార్టీ పార్లమెంటరీ కార్యాలయం ప్రారంభం

జనసేనపార్టీ నాయకులు మళ్ల శ్రీనివాసరావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గరలో జనసేనపార్టీ పార్లమెంటరీ కార్యాలయాన్ని ఈ నెల 20 తేదీన ఆదివారం ఉదయం 10గంటలకు ప్రారంభించడం జరుగుతుందని జనసేనపార్టీ నాయకులు మళ్ల శ్రీనివాసరావు, భర్నికాన రాము, అప్పికొండ గణేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేనపార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు హాజరు కానున్నారని వీరు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మళ్ల శ్రీనివాసరావు, అప్పికొండ గణేష్, భర్నికాన రాము, శ్రీకాంత్‌లు కోరారు. సమావేశంలో దూలం గోపీ, పీజే ప్రసాద్, పి.దుర్గ , లక్ష్మణ్, చక్రి, తేజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేనపార్టీ నాయకులు శ్రీనివాసరావు

పింఛన్ల పెంపుపై హర్షం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 12రకాల పింఛన్లు పెంపుపై పింఛన్‌దార్లతో మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఎంపీపీ ఓంద్రు గంగమ్మ, ఎంపీటీసీ మజ్జి రామారావు, అప్పాన భాస్కరరావు, మజ్జి విశ్వనాథ్, కలిమి రాము, పెంటకోట రాము, రాపేటి జోగినాయుడు, ఆధ్వర్యంలో ఎం.కోడూరు మెయిన్‌రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంతా మోడీ డైరక్షనే

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నరేంద్ర మోడీ డైరెక్షన్‌లో ఫెడరల్ ఫ్రంట్ పేరిట కేసీఆర్, జగన్మోహన్ రెడ్డిలు ఆంధ్రుల ఆత్మ గౌరవం దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న కుట్ర రాజకీ యాలను ఆంధ్రులారా.. గమనించండి..




అంటూ ఆపరేషన్ గరుడ పేరిట రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సభ్యులు, ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు ఫ్లెక్సీలను రూపొందించి రణస్థలంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అడ్డుపడుతూ, ఆంధ్రులు మనోభావాలు, ఆత్మ గౌరవం దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న కేసీఆర్‌తో ఏవిధంగా జగన్మోహన్‌రెడ్డి కలుస్తున్నారో.. ప్రజలుకు సమాధానం చెప్పాలన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం లెక్క లేదా అని జగన్మోహన్‌రెడ్డిని కలిశెట్టి సూటిగా ప్రశ్నిం చారు. త్వరలో ఈ ఆపరేషన్ గరుడ ఫ్లెక్సీలను ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నామని తెలియజేసారు.


33వ రోజు సమ్మెలో భాగంగా యలమంచిలి డిసిసిబి బ్రాంచి వద్ద పాయకరావుపేట, అనకాపల్లి బ్రాంచి పరిధిలో ఉన్న సహకార సంఘాల ఉద్యోగుల సుమారు 40 మంది సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న,మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, ట్రెజరర్ ఓ.యన్. ఈశ్వరరావు. సూర్యనారాయణ,పి.గంగరాజు, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.
-న్యూస్‌లీడర్, అనకాపల్లి

ఎన్టీఆర్‌తో మా కుటుంబానికి విడదీయరాని బంధం

విశాఖ రైతు సమాఖ్య అధ్యక్షులు దాడి రత్నాకర్


అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్వర్గీయ నందమూరి తారకరామారావుతో మా కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని విశాఖ రైతు సమాఖ్య అధ్యక్షులు దాడి రత్నాకర్ చెప్పారు. స్థానిక రింగురోడ్డులోగల మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కార్యాలయంలో శుక్రవారం ఎన్టీఆర్ 23వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ దాడి వీరభద్రరావు, మా కుటుంబంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారన్నారు. వీరభద్రరావు అంటే ఎంతో ప్రేమ, అభిమానం చూపించేవారన్నారు. చిన్నతనంలో హైదరాబాద్‌లో చదువుకొనే సమయంలో ఆయన చేతితో ఇచ్చే పాలు సేవించేవారమన్నారు. అలాగే బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమా షూటింగ్ అరుకులో జరిగే సమయంలో మా ఇంటి వద్ద నుంచి అన్నిరకాల వంటకాలతో పంపించే ఆహారాన్నే ఎన్టీఆర్ తీసుకొనేవారన్నారు. అదే సమయంలో దీపావళి వేడుకలలో మా కుటుంబ సభ్యులతో కలిసి సుమారు రెండుగంటలపాటు గడిపారని గుర్తు చేశారు. అలాగే ఎన్టీఆర్ పేరుమీద శాశ్వత నిర్మాణాలు ఒక్క అనకాపల్లిలో దాడి వీరభద్రరావు హయాంలోనే చేపట్టడం జరిగిందన్నారు. వాటిలో ముఖ్యంగా ఎన్టీఆర్ హాస్పటల్, ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ వారధి వంటివి ఉన్నాయన్నారు. ఈ ఘనత వీరభద్రరావుకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ బొమ్మను, పేరును వాడుకొనే అర్హత వీరభద్రరావుకే ఉందన్నారు. ఎన్టీఆర్ పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండేందుకు మనమంతా కృషి చేయాలని రత్నాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేట్స్ కౌన్సిల్ ఛైర్మన్ కర్రి దివాకర్, మళ్ల రాజా, బొడ్డపాటి చినరాజారావు, కొణతాల సత్యనారాయణ, ఆళ్ల శ్రీను, బి.శంకరరావు, కోటిపల్లి జేజిబాబు, జెర్రిపోతుల ధర్మా, సరిసా ధర్మరాజు, వామాల కాశీ, కోరుకొండ రాఘవ, కాండ్రేగుల కృష్ణఅప్పారావు, వియ్యపు శ్రీనివాసయాదవ్, కనుబుద్ది శంకరరావు, కర్రి రుద్రునాయ్డు, దాడి త్రినాధ్, వేగి దొరబాబు, ఆళ్ల ప్రవీణ్, గాజుల రాంబాబు, దాడి భాను అనిల్, ఎన్టీఆర్, దాడి అభిమానులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రత్నాకర్, ఎన్టీఆర్ అభిమానులు

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

పార్వతీపురం, న్యూస్‌లీడర్: గ్రామ రెవెన్యూ సహాయకులు యొక్క సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం అధ్యక్షులు కె.నిర్మల అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం 18000 పెంచాలని నామినులను వీఆర్ఏలు గా నియమించాలన్నారు. అర్హులందరికీ పదోన్నతులు ఇవ్వాలన్నారు. పదోన్నతులలో 482 జీవోను మినహాయించాలన్నారు. వీఆర్ఏలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. సాంకేతిక విద్యార్హత ఉన్నవారికి కంప్యూటర్ ఆపరేటర్లగా నియమించాలన్నారు. నెల నెల జీతాలు చెల్లించాలని, 101 ప్రకారం జీతాలు చెల్లించాల్లన్నారు. వీరితోపాటు వీఆర్ఏలు రెడ్డి సింహాచలం, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సామాజిక న్యాయవిభాగం మెంబర్‌గా గిరి



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: జనసేన విశాఖ జిల్లా సామాజిక న్యాయ విభాగం మెంబర్‌గా మండలంలోని విజయరామరాజుపేట పిఏసిఎస్ అధ్యక్షుడు శిలపరశెట్టి వెంకటగిరిని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎంపిక చేశారు. ఈమేరకు పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ టి.శివశంఖరరావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా గిరి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయగల ఏకైక పార్టీ జనసేన మాత్రమేనని అన్నారు. పవన్ కళ్యాణ్ లక్ష్యం సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడమేనన్నారు.

కోడిపందాలు, గుళ్లాటల నిర్వాహకుల అరెస్ట్

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలో పరవాడపాలెం, అచ్చెర్ల, వెదురుపర్తి గ్రామాలలో కోడిపందాల రాయుళ్లు, గుళ్లు ఆట ఆడుతున్నవారిని కశింకోట పోలీసులు దాడి చేసి గురువారం రాత్రి పట్టుకున్నారు. వివరాలలోకి వెళ్తే అచ్చెర్లలో కోడి పందాలు ఆడుతున్న ఇద్దరిని, రెండు కోళ్లను, ఏడు వందల రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పరవాడపాలెంలో కోడి పందాలు నిర్వహిస్తున్నవారిని ఇద్దరిని పట్టుకొని, వారి నుంచి రెండు కోళ్లు, మూడు వందల రూపాయలు, అలాగే వెదురుపర్తిలో లాటరీ, గుళ్లాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని వారి నుంచి రూ.1,040లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని శుక్రవారం అనకాపల్లి కోర్టులో హాజరు పరిచామని పోలీసులు తెలిపారు.

21న వైద్యాధికారుల బృందం పరిశీలన

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: కాలకల్ప అవార్డుకు పోటీ పడుతున్న నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి ఈ నెల 21వ తేదీన తనిఖీ బృందం రానున్నారు. విజయనగరం జిల్లా నుంచి వైద్యాధికారులతో కూడిన కమిటీ ఆసుపత్రిని సందర్శించి ఇక్కడి వసతులు సేవలు పరిశీలిస్తుంది. ఈ కమిటీ నివేదిక అనంతరం రాష్ట్ర స్థాయి కమిటీ పర్యటిస్తుంది.

దరఖాస్తుల ఆహ్వానం

పార్వతీపురం, న్యూస్‌లీడర్: వివిధ సంస్థలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్మిక సంక్షేమ మండలి ఏ ఎల్ వో సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 201-7 20-18 విద్యాసంవత్సరంలో డిప్లమా' డిగ్రీ ఆపైబడిన విభాగాలలో ఉత్తీర్ణులైన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు మంజూరు చేస్తామన్నారు. వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీలోగా దరఖాస్తులను స్థానిక కార్మిక కార్యాలయంలో అందించాలని కోరారు. మరిన్ని వివరాలకు ఈ నెంబర్కు 9492555029సంప్రదించాలని ఆయన సూచించారు.

క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతపురం మండల కేంద్రంలో కీర్తిశేషులు వడిశల చోడప్ప జ్ఞాపకార్థం సందర్భంగా వడిశల మురళి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో క్రీడల్లో బాగా రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహం అందివ్వాలని మురళి ఆలోచించి క్రీడాకారులకు చేయూతగా అన్ని రంగాల్లో క్రీడల్లో యువతీ యువకులు క్రీడల్లో పాల్గొని ఉల్లాసంగా ఉండాలని క్రీడాకారులకు అందరికీ టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్సై మల్లేశ్వరరావు మాట్లాడుతూ మండలానికి సంబంధించిన క్రీడాకారులు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి పోటీల్లో ఘన విజయాలు సాధించాలని క్రీడలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశాన్ని గర్వించే విధంగా ఉండాలని క్రీడాకారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణమూర్తి, ఏఎస్సై సింహాచలం, వడిశల శ్రీనివాసరావు, వడిశల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండలంలో పలు గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 23వ వర్ధంతి సందర్భంగా పూడిమడక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేరుగు బాపు నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ రక్తనిధికి చెందిన వైద్యులు సమక్షంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాట్లు చేసి ఈ రక్తదాన శిబిరానికి మత్స్యకార యువత భారీగా తరలివచ్చారు. రక్తం దానం చేయడానికి యువత ముందుకు వచ్చి ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ భవాని మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలు దాతలు అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజన రమేష్, కుమార్ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు, జి రాజు, మేరుగు కాసుబాబు, ఉమ్మడి అప్పారావు, వాసుపల్లి అప్పారావు, దుబాయ్ వెంకటరమణ, పొన్నమల్ల కొండబాబు, ఏరిపల్లి సత్తయ్య, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎస్ లక్ష్మణ్, జగన్, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండల కేంద్రంలో శుక్రవారం సెజ్ దిబ్బపాలెం గ్రామంలో విశాఖజిల్లా తేదేపా అధ్యక్షులు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు. ఎన్టీఆర్ 23 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పంచకర్ల నిరుపేద వృద్ధులకు దుప్పట్లు రగ్గులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2000 రూపాయల రెట్టింపు పింఛను ప్రకటించడంతో గ్రామస్తులలో సంతోషాలతో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబుకు ప్రజలు హారతి ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ ప్రతి పేదవాడికి అర్హత కలిగి ఉన్న వారందరికీ వృద్ధులు, వికలాంగులు వితంతువులు, ఒంటరి మహిళలు, రైతులు కొత్త పింఛన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ కొత్త పింఛన్లు అందిస్తామని భరోసా పలికి అదేవిధంగా ఎలమంచిలి నియోజకవర్గంలో అర్హత కలిగిన అర్హులందరికీ కొత్త పింఛన్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్ కుమార్, జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగ్ రావు, చోడపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ, కూని శెట్టి రమణ, మాజీ, తాజా సర్పంచ్ బైలపూడి భవానీ, రామదాసులు, లాలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

38వ రోజుకు చేరిన దీక్షలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్‌తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి 38వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రైతులకు అన్యాయం చేసిన ఏ ప్రభుత్వం కూడా బతికి బట్టకట్టిన చరిత్ర లేదన్నారు. ముఖ్యంగా రైతులకు ఇవ్వాల్సిన పరిహారం కాజేయాలని కుట్ర పన్నిన ఎమ్మెల్యే పీలా గోవిందుకు టి. వెంకుపాలెం రైతుల ఉసురు తగలక మానదన్నారు. బాధ్యత గల అధికారులు కూడా ఈ విషయంలో ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అలాంటి చర్యలు మానుకుని, వారి కున్న అధికారాలతో వెంటనే అర్హులైన వారికి పరిహారం చెల్లించాలని సీతారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, సురభి హరీష్, గల్లా వినోద్, మళ్ల రాజా, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోర రాజు, ఉరుకూటి బాబూరావు, ఉరుకూటి సింహాద్రి పాల్గొన్నారు.

రెండో రోజు మీ సేవా కేంద్రాల నిర్వాహకుల సమ్మె

కోటవురట్ల, న్యూస్‌లీడర్: కోటవురట్ల మండలాల్లోని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు శుక్రవారం రెండో రోజు కూడా సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కోటవురట్లలోని జల్లూరు, పాములవాక, కె.వెంకటాపురం, బోడపాలెం, కైలాసపట్నం, పందూరు, లింగాపురం, తంగేడు, యండపల్లి గ్రామాల్లోనూ నిర్వాహకులు కేంద్రాలను మూసివేశారు.

నిధుల మంజూరుపై హర్షం

సీలేరు, న్యూస్‌లీడర్: అంతరాష్ట్ర రహదారి మరమ్మత్తులకు అధికార్లు అనుమతులు మంజూరు చేయడం పట్ల డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా ఆర్వీనగర్-పాలగెడ్డ రహదారి అధ్వాన్నంగా మారిందన్నారు. రెండేళ్ల క్రితం రహదారి విస్తరణకు అనుమతులు వచ్చినా అటవీ అనుమతులు రాక జాప్యం ఈ ప్రాంత ప్రజల సహనాన్ని కోల్పోయారన్నారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న లోకులగాంధీ నిరాహారదీక్షకు దిగడంతో అధికార్లు స్పందించి పాత రహదారినే మరమ్మత్తులు చేయడానికి అధికార్లు చర్యలు తీసుకున్నారన్నారు.

కులం పేరుతో దాడులకు పాల్పడిన వారిపై కేసు

రావికమతం, న్యూస్‌లీడర్: కులం పేరుతో దూషించడమే కాకుండా ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారన్న ఫిర్యాదుపై ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు కొత్తకోట ఎస్సై శేఖరం తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు కొత్తకోట గ్రామానికి చెందిన దండా ఏసు, ఎత్తుల అడవిరాజు గ్రామంలో ఆనందం షాపునకు వాటర్ ప్యాకెట్లకు వెళ్లారు. అదే సమయంలో గ్రామానికి చెందిన వెల్లంకి గణేష్, సత్తిబాబు, అడ్డూరి కిరణ్‌కుమార్ తదితర ఆరుగురు కూడా వెళ్లారు. ఈ సమయంలో నర్సీపట్నం నుంచి వస్తున్న ఆర్టీసి బస్సు రోడ్డు మార్జిన్ దిగడంతో అగ్రవర్ణానికి చెందిన వారి చేతులు, ఏసు, అడవిరాజులకు తగులడంతో వారు దుర్భాషలాడారన్నారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి కొట్లాటకు దారి తీసిందన్నారు. ఈ మేరకు ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని తెలిపారు.

గ్రామాల్లో తీర్థాల సందడి

గొలుగొండ, న్యూస్‌లీడర్: మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం తీర్థాల సందడి నెలకొంది. గ్రామదేవతలకు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన తీర్థాల్లో నిర్వాహకులు పలు పోటీలు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి ఆయా గ్రామాలు జనాలతో కిటకిటలాడుతున్నాయి. తీర్థాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్

27న కళ్లు చిత్ర ప్రదర్శన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కళ్లు సినిమా విడుదల అయి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపధ్యంలో ఈనెల 27వతేదీ ఉదయం ద్వారకానగర్ లోని పౌర గ్రంథాలయంలో కళ్లు చిత్ర ప్రదర్శన ఏర్పాటుచేస్తూ ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన ఎం.వి.రఘుకు చిరు సత్కారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్టిస్ట్ అడ్డా, వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఈ చిత్రంలో ఎక్కువ శాతం విశాఖ కళాకారులు నటించారని 1988లో విడుదలైన ఈ సినిమా శతదినోత్సవంజరుపుకుందన్నారు. ఈ చిత్ర ప్రదర్శన వీక్షించడానికి నగరవాసులను, సినిమా కళాకారులను ఆహ్వానిస్తున్నామని వివిఎస్ గౌరవాధ్యక్షులు నరవ ప్రకాశరావు తెలిపారు.

విశాఖపట్నం
శనివారం 19-1-2019

దేశం గర్వించదగ్గ నాయకుడు జ్యోతిబసు

వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాధం



జ్యోతిబసు చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పింస్తున్న సీపీఎం నేతలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ భారత రాజకీయాల్లో ఒక ప్రత్యేక అధ్యాయం.. జ్యోతిబసుది. దేశం గర్విం చదగ్గ గొప్పనాయకుల్లో, రాజనీతిజ్ఞుల్లో ప్రముఖుడని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం కొనియాడారు. పితాపురంలో ఉన్న సిపిఎం నగర కార్యాలయంలో వి.కృష్ణారావు అధ్యక్షతన జ్యోతిబసు 9వ వర్ధంతి సభ నిర్వహించా రు. ఈ సందర్భంగా లోకనాధం మాట్లాడుతూ సమకాలీన రాజకీయ నాయకుల్లో సుదీర్ఘకాలం ప్రజా జీవితం గడిపిన జ్యోతిబసు చరిష్మా వన్నెతగ్గనిది. సమై క్యంగా మెలగడం, ముక్కుసూటిగా వ్యవహరించడం, కష్టపడేతత్వం మెండుగాగల పరిపా లనా దక్షుడు అని అన్నారు. అందరూ గౌరవించే మహో న్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. స్వతంత్ర భారతా వనిలో నిరాఘాటంగా 23ఏళ్ళపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో భూ సంస్కరణలు ప్రవేశపెట్టి కౌలు, చిన్న, సన్నకార రైతులకు లక్షలాది ఎకరాలు మిగులు భూములను పంచారు. భూ సంస్కరణలు అమలు చేయడం ద్వారా దేశానికే బెంగాల్‌ను ఆదర్శంగా నిలి పారు. విధులు, నిధులతో మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థ ప్రవేశపెట్టడం, మత కలహాలులేని వాతా వరణం సృష్టించడం, లౌకికవాదాన్ని పరిరక్షించ డంతో పాటు స్థిర ప్రభుత్వాన్ని అందించడంలో తన నాయకత్వ పటిమను కనబర్చారు. విద్య, ప్రజారోగ్యం, పారిశ్రామి కీకరణ వంటి రంగాల్లో అభివృద్ధి సాధించడం ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన జ్యోతిబసు తన జీవితాన్ని ప్రజాసేవకు,ఉద్యమానికి అంకితం చేసిన త్యాగశీలి. నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరించిన నిబద్ధత గల కమ్యూనిస్టు. ఎక్కడా మచ్చ లేని, తిరుగులేని ప్రజానాయకుడుగా నిలిచారని తెలిపారు.నగర కమిటీ సభ్యురాలు పి.మణి మాట్లాడుతూ బార్ ఎట్‌లా కోసం ఇంగ్లండు వెళ్ళి అక్కడ కమ్యూనిస్టు పార్టీలో చేరి భారతదేశం వచ్చి అట్టడుగువర్గాల ప్రజలకోసం తన జీవితాన్ని ధారబోసారని తెలిపారు. ఆయనతో కలిసి చదువుకున్న ఇందిరాగాంధి అగ్రవ ర్ణాల తరుపున నిలబడ్డారు గాని పేదలకోసం ఏనాడు ఆలోచించలేదన్నారు. పదవుల కోసం కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్న రాజకీయనాయకులు ఎంతోమంది ఉన్నారు. కానీ జ్యోతిబసుకు ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి పదవిని వద్దన్నారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యు లు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ నేడు బెంగాల్, త్రిపురలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలను లేకుండా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, టిఎంసి లాంటి పార్టీలు చేసాయన్నారు. మార్క్సిస్టు పార్టీ నాయకులను పోటీ చేయనీయకుండా ఈ రెండు రాష్ట్రాలలో పెద్దఎత్తున దాడులు చేస్తున్నా యన్నారు. మతఘర్షణలు, ప్రాంతీయ విబేధాలతో అల్లర్లు సృష్టించి ప్రజలను విచ్ఛన్నం చేస్తున్నాయన్నారు. మతోన్మాధులను ఓడించకపోతే దేశానికే పెద్ద ప్రమాదం. ఎన్నికలూ ఒక పోరాటంగా చూడాలి. ఈ పోరాటంలో ప్రజావ్యతిరేకులను ఓడించడమే జ్యోతిబసుకు నిజమైన నివాళర్పించనట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.యస్.రాజేశ్వరరావు, అప్పారావు, కుమారి, నరేంద్ర, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

బీపీఓలో నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఆటోకాడ్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్(బిపిఓ) రంగాలలో నిపుణులను తీర్చిదిద్దే నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నైట్‌స్కిల్స్ ఇండియా సిఈఓ బి. వి.ఎస్ వంశీక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఇంజనీరింగ్ విద్యార్హత కలిగినవారు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. బ్యాచ్‌కు 30 మందికి ప్రవేశం కల్పిస్తామన్నారు. 18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత ఈ కోర్సులో చేరవచ్చునన్నారు. ప్రవేశాలు పరిమితమని, ముందుగా వచ్చిన వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఆటోకాడ్‌కు 70 రోజులు, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (బిపిఓ)కు 35 రోజుల పాట ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. డే స్కాలర్, హాస్టల్ సదుపాయాలను ఉచితంగా కల్పిస్తామన్నారు. ఉచిత మెటీరియల్, దుస్తులు, భోజన సదుపాయా లను తమ సంస్థ ఉచితం కల్పించడం జరుగుతుందన్నారు. అసక్తి కలిగిన వారు తమ వెబ్‌సైట్ www.igniteskillsindia.comలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకోసం 9346488516, 9346472549, 7777889943 నంబర్లకు సంప్రదించాలన్నారు.శిక్షణ పూర్తిచేసిన వారికి కేంద్ర ప్రభుత్వం అందిం చే సర్టిఫికేట్‌ను అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా సంస్థ కృషిచేస్తుందన్నా రు.ఆసక్తి కలిగిన వారు వెంటనే తమ విద్యార్హత లెలిపే సర్టిఫికేట్‌లు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్టఓర్టు సైజ్ ఫోటోలతో తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. శిక్షణకాలంలో ఉచిత హాస్టల్ సదుపాయం సైతం కల్పించడం జరుగుతోం దన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకుని, ఉపాధిని సాధించాలన్నారు.

49వ వార్డులో ఎన్టీఆర్ 23వ వర్ధంతి



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మల్కాపురం ,న్యూస్‌లీడర్ మల్కాపురం జీవీఎంసి 49వ వార్డు మల్కాపురం మెయిన్ రోడ్డు ఆంజనేయ స్వామి గుడి వద్ద తెలుగుదేశం పార్టీ జెండా పోల్ దగ్గర తెలుగుదేశం పార్టీ వ్యవసాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 23 వ వర్ధంతి వేడుకులు శుక్రవారం 49వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేశ అధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేచి నివాళులు అ ర్పించారు .ఈ కార్యక్రమం నకు రాష్ట్ర టిడిపి ఎస్సి సెల్ కార్యదర్శి నీలపు జోజిబాబు జిల్లా టిడిపి కార్యదర్శి కాకిపోలి రెడ్డి 49వ వార్డు టిడిపి నాయకు లు డొప్ప సన్యాసిరావు ఎన్ నరసింగరావు శ్రీను కన్నా ,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రమాదపుటంచున ఘాట్‌రోడ్డు


పాచిపెంట,న్యూస్‌లీడర్ : మండలంలోని ఆంధ్రా, ఒడిశా ఘాట్ రోడ్డులో ప్రయాణమంటే ప్రయాణికులు హడలెత్తిపోతున్నారు. ఒడిశా, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలకు మండలంలోని పి.కోనవలస చెక్‌పోస్టు మీదగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. ఘాట్‌రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా రహదారి భవనాల శాఖ అధికారులు వాటి నియంత్రణకు చర్యలు చేపట్టలేదని ఆరోపణలు విన్పిస్తున్నాయి. పి.కోన వలస చెక్‌పోస్టు కూడలి నుంచి ఒడిశా సుంకి వరకు 16 కిలో మీటర్లు పొడవునా పలు చోట్ల ఎంతైన కొండ లు, లోయలు, మలుపులతో వాహనచోదకులు ప్రమా దాలు ఎదుర్కొంటున్నారు. మలుపుల్లో ఎదురు ఎదురు గా వస్తున్న వాహనాలు కన్పించక. వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు.దీనికితోడు వర్షాకాలంలో కొండవాగుల ప్రవాహంతో బండరాళ్లు ఘాట్‌రోడ్డులో జారిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడితే పోలీసులురం గప్రవేశంతో ట్రాఫిక్ పునరుద్ధరించడం నిత్యకృ త్యం.ఘాట్‌రోడ్డులో పలు చోట్ల ఏర్పాటు చేసిన ప్రమాద హెచ్చరిక సూచికలు, బోర్డులు పాడైనా. పట్టించుకునే వారే కరవయ్యారు. మలుపుల్లో ఏర్పాటు చేసిన సూచికలు లేక వాహనాలు అదుపు తప్పి ఢీ కొట్టినా, రహదారి భద్ర తా శాఖ పునరుద్ధరణకు చర్యలు చేపట్టలేదు. స్థానిక పోలీసుశాఖ పలు చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పా టుతో ప్రమాదాలు కొంతమేరకు అదుపు చేయగలిగారు. ఘాట్ రోడ్డులో ప్రమాదాలు నియం త్రణకు జాతీ య రహదారి అధికారులు చర్యలు చేపట్టాలని వాహనచోదకులు కోరుతు న్నారు.


అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి

నెల్లిమర్ల, న్యూస్‌లీడర్: నెల్లిమర్ల జ్యూట్‌మిల్లు అక్రమ లాకౌట్‌ను వెంటనే ఎత్తివేయాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ కోరారు. గురువారం రాష్ట్ర రాజధానిలో కార్మికశాఖ కమిషనరు వరప్రసాద్‌ను ఇఫ్టూ ప్రతినిధి బృందం కలిసి ఈమేరకు వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మిల్లు యాజమాన్యం పని నిలుపుదల పేరిట అక్రమంగా లాకౌట్ ప్రకటించిందని కమిషనరుకు ఇఫ్టూ నాయకులు విన్నవించారు. చట్టరీత్యా లాకౌట్‌కు ముందు సంబంధిత ప్రభుత్వ అధికారులకు తెలియజేయాల్సి ఉందన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అర్థరాత్రి వేళ లాకౌట్ విధించడం అన్యాయమన్నారు. గత 30 ఏళ్లలో 8 సార్లు మిల్లును యాజమాన్యం అక్రమంగా మూసివేసిందని వివరించారు. మళ్లీ ఇప్పుడు అక్రమ లాకౌట్‌తో 3 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని, వెంటనే ప్రభుత్వం స్పందించి యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. దీనిపై కార్మికశాఖ కమిషనరు మాట్లాడుతూ ఈ సమస్యపై మిల్లు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు.

శివుడు మూడో కన్ను తెరుస్తాడా..!

రాజకీయ భీష్ముని పయనం ఎటు
వైసీపీలో ముసలం...టీడీపీ గాలం





విజయనగరం,న్యూస్‌లీడర్ ఆయన అందరికీ రాజకీయ గురువు.. రాజకీయాల్లో కురువృద్ధుడు....ఒక రకంగా చెప్పాలంటే రాజకీయాల్లో భీష్ముడు లాంటివాడు.రాష్ట్ర శాసనసభకు ప్రోటెం స్పీకర్‌గా కూడా పనిచేసారు. మంత్రి పదవిని కూడా నిర్వహించారు. ఎందరికో రాజకీయ ఓనమాలు దిద్దారు. ఆయనెవరో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇప్పటికే మీకు తెలిసిపోయి ఉంటుంది. ఆయనే పెనుమత్స సాంబశివరాజు. రాజకీయ అజాతశత్రువు అన్నది ఆయనకు అక్షరాలా సరి పోతుంది. ఇంతవరకూ ఆయన తన రాజకీయ జీవితంలో ఏనాడూ పల్లెత్తు మాట ఎవ్వరినీ అనలేదు. పరుషపదాలు ఆయనకు దూరంగా ఉంటాయి. ఎవ్వరెళ్లి పలకరించినా అదే చిరునవ్వుతో ఆప్యాయంగా భుజం మీద చెయ్యివేసి ఎలా ఉన్నావంటూ యోగక్షేమాలు తెలుసుకోవడం ఆయనకే దక్కింది. ఇప్పుడు ఇదంతా ఎందుకు చెపుతున్నామంటే అలాంటి వ్యక్తి రాజకీయ జీవితం శాపగ్రస్థమైంది. జీవిత చరమాంకంలో రాజకీయంగా పదవీ విరమణ చెంది ప్రశాంతంగా గడపాల్సిన ఆయన మలిజీవితం వేదనాభరితంగా మారింది. నమ్మిన వారు, నమ్ముకున్న వారు, ఒకప్పుడు ఆయనముందు చేతులు కట్టుకుని నిలబడినవారే ఇప్పుడాయనకు రాజకీయ జీవితమే లేకుండా చేసారు.

సీన్ రివర్స్

జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిణామాలు పెనుమత్స సాంబశివరాజు రాజకీయ జీవితాన్ని నిర్వీర్యం చేసాయి. నిన్న మొన్నటివరకూ ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోయిన ఆయన రాజకీయ జీవితం ఇప్పుడొక్కసారిగా మసకబారింది. ప్రారంభం నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. అక్కడే ఆయన రాజకీయజీవితానికి పునాది పడింది. ఎన్నో పదవులను నిర్వహించారు. పార్టీపరంగా కూడా ఎన్నో ఉన్నత స్థానాలను అధిరోహించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ కూడా ఓ గుర్తింపు పొందారు. తీరా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీన్ రివర్స్ అయ్యింది. ముందునుంచి ఆయన రాజకీయ జీవితానికి మోకాలడ్డుతున్న ఆయన ప్రియ శిష్యుడే ఇప్పుడు కూడా ఆయనకు రాజకీయ జీవితం లేకుండా చేసారన్నది బహిరంగ రహస్యం.నిజానికి ఆయన రాజకీయ జీవితాన్నిచ్చిన ఆయన శిష్యులే ఇప్పుడాయనకు ప్రతిబంధకంగా తయారయ్యారు. ఒకప్పుడు జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగే సమయంలో వేదికపై పెనుమత్స సాంబశివరాజు కూర్చుని ఉంటే బొత్స సత్యనారాయణ, కోలగట్ల వీరభద్రస్వామి తదితర నేటి వైకాపా నేతలు వేదిక కింద చేతులు కట్టుకు తిరిగేవారు. సాంబశివరాజు పిలుపు కోసం పడిగాపులు కాచేవారు. ఆయన ఆదేశాలకోసం నిరీక్షించారు. అలాగే సాంబశివరాజు వారందరికీ రాజకీయజీవితాన్నిచ్చారు. మంత్రి పదవిలో ఉన్నప్పుడు కూడా సాంబశివరాజు ఎందరికో ఉపకారం చేసారు. అడిగినవారికి, అడగనివారికి కూడా పేరు పేరున సహాయసహకారాలందించారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిరుద్యోగులకు ఆ జీవితాన్ని ప్రసాదించింది సాంబశివరాజే అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతే కాదు ఇప్పుడున్న బడా రాజకీయనాయకులకు రాజకీయ బీజాక్షరాలు దిద్దింది కూడా ఆయనే. వారంతా ఇప్పుడు గురువుని మించిన శిష్యులయ్యారు. సాంబశివరాజు ఒకప్పుడు భోగాపురం, ప్రస్తుతం నెల్లిమర్ల శాసనసభ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చేవారు. గత ఎన్నికల్లో అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. కానీ నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో ఇప్పటికీ ఆయన అత్యధిక ప్రజాదరణ కలిగిన వివాదరహిత నాయకుడు. ప్రత్యర్ధులు సైతం సాంబశివరాజు అంటే అలా చేతులు కట్టుకుని మౌనం వహిస్తారు. కాలం కలసిరాలేదు. రాజకీయాలు ఎదురుదెబ్బ తీసాయి. అయినప్పటికీ ఆయన సింహమే.ఇప్పుడు రానున్న ఎన్నికల్లో వైకాపా తరపున ఎమ్మెల్యేగా నెల్లిమర్ల నుంచి పోటీ చేయాలని భావించారు. వయోభారం కారణంగా ఈ ఒక్కసారిగా గెలిచి, నిరూపించుకుని ఆ తరువాత రాజకీయ పదవీ విరమణ చేయాలని భావించారు. అంతా బాగుంది అనుకున్న సమయానికి ఆయన ప్రియ శిష్యుడు చక్రం తిప్పారు. ఇంకేముంది సీన్ రివర్స్ అయ్యింది. సాంబశివరా జుకు నెల్లిమర్ల సీటు ఖరారు కాలేదు. దీంతో ఆయన ఖిన్నుడయ్యారు. ఇదే అదనుగా సాంబశివరాజుపై తెలుగుదేశం పార్టీ దృష్టిసారించింది. ఇది తెలుసుకున్న వైకాపా నేతలు ఆయనను బుజ్జగిస్తున్నారు. బ్రతిమాలుతున్నారు, ఏదో రకంగా అవకాశమిస్తామని చె ప్పుకొస్తున్నారు. ఎమ్మెల్సీ పదవి, లేదంటే రాజ్యసభ పదవిఇస్తా మంటూ ఏకరవు పెడుతున్నారు. ఇంకోవైపు తెలుగుదేశం పార్టీ నేతలు కూడా అదే చెప్తున్నారు. గుర్తింపు లేని పార్టీలో ఉండటం కన్నా మీ విలువ గుర్తించి వచ్చిన తమకు అవకాశ మివ్వా లంటూ వేడుకుంటున్నారు. వచ్చేది తెలుగుదేశం పార్టీప్రభు త్వమే కాబట్టి అత్యున్నతమైన పదవిని కట్టబెడతామని నచ్చజెపు తున్నారు.

రూటు ఎటు వైపు

సాంబశివుడు మనస్సు కుదురుగా లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే చివరిదశలో తనకేంటీ దుస్థితి అన్న మనస్థాపం శివుడిని పట్టి పీడిస్తున్నట్లు కనిపిస్తోంది. నిజమే కదా..! రాజకీయంగా ఒక వెలుగువెలిగి, ఎందరికో రాజకీయ జీవితాన్నిచ్చి, రాజకీయ కురువృద్ధునిగా పేరుగాంచిన తనకిప్పుడు ఇలాంటి పరిస్థితి రావడం నిజంగా శాపగ్రస్థమే అన్న అంతర్మధనంలో శివుడు ఉన్నట్లు తెలుస్తోంది. వైకాపా ఓవైపు తెదేపా మరోవైపు ఆయన కరుణాకటాక్షాల కోసం ఆయన చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్నా వాస్థవ పరిస్థితి ఆయనకు మింగుడు పడటంలేదు. చివరిదశలో ఎదురైన ఈ అనుభవాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. శివుడు మూడో కన్ను తెరిస్తే నెల్లిమర్ల నియోజకవర్గంలోనే కాదు, అటు గజపతినగరంలోనూ, ఇటు చీపురుపల్లి నియోజకవర్గంలో కూడా ఎందరో రాజకీయనాయకుల జాతకాలు మారిపోతాయి. ఆయా రాజకీయ నాయకుల జీవితాలు చెల్లాచెదురవుతాయి. ఎందుకంటే సాంబశివుడి అనుచర గణం నెల్లిమర్ల నియోజకవర్గంలోనే కాకుండా గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లో కూడా ఎక్కువగా ఉంది. ఈ కారణంగానే పార్టీని వీడుతారన్న ఉప్పు అందగానే వైకాపా నేతలు ఉరుకులు పరుగులు పెట్టారు. విషయం తెలిసినవెంటనే మరో వైపు తెదేపా నేతలు సైతం తమ ప్రయత్నాలను ముమ్మరం చేసారు.

చెత్త సేకరణ ఛార్జీలు ఉపసంహరించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చెత్త సేకరణఛార్జీలను అపార్ట్‌మెంట్స్ అండ్ గేటెడ్ కమ్యూనిటీలకు రూ 20 నుంచి 50లకు పెంచడం అక్రమమని ఈ పెంపుదలను తక్షణమే రద్దుచేయాలని విశాఖపట్నం అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత జీవీఎంసీదేనని, ప్రజలు చెల్లిస్తున్న పన్నుల్లో కొంత భాగం ఇటువంటి సామాజిక సేవలకేనని తెలియజేస్తూ చెత్తసేకరణ ఛార్జీలను వసూలు చేయడం సరికాదని అభిప్రాయపడింది. నిత్యం నీటిపన్ను, ఆస్తిపన్ను, ఆదాయపు పన్ను వంటి పన్నులను రెగ్యులర్‌గా చెల్లించే అపార్ట్‌మెంట్ వాసులపై అదనపు భారం వేయడం తగదని వార్వా పేర్కొంది. కౌన్సిల్ లేని సమయంలో ఇటువంటినిర్ణయాలు గైకొనడం సరి కాదని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించింది. స్థానిక సం క్షేమ సంఘాలను సంప్రదించకుండా ఛార్జీలు విధించడం సరికాదని వా ర్వా తెలియజేస్తూ తక్షణమే చెత్త సేకరణ ఛార్జీలను రద్దు చేయాలని కోరు తోందని వార్వా అధ్యక్షులు ఎన్ ప్రకాశరావు, జనరల్‌సెక్రెటరీ బిబిగణేష్ తెలిపారు.

అక్రమ డిప్యూటేషన్ రద్దుచేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలకు అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని యూటీఎఫ్ అధ్యక్షులు ఎండి జాకీర్ ఆలీ, ప్రధాన కార్యదర్శి జి చిన్నబ్బాయి అన్నారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం 17వతేదీ నుంచి 31తేదీ వరకు బదిలీలు నిర్వహించవలసి వుందని, కానీ జీవీఎంసీ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ బదిలీలు చేపట్టారని అధ్యక్ష కార్యదర్శులు ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్రమ నిబంధనలకు విరుద్ధంగా డెప్యుటేషన్, బదిలీల కారణంగా అర్హులైన ఉపాధ్యాయులు నష్టపోతున్నారన్నారు. అక్రమ బదిలీల కారణంగా ఎంవిడిఎం పాఠశాలలో జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు లేకుండా పోయారన్నారు. తక్షణమే బదిలీ చేసిన ఉపాధ్యాయులను వారి మాతృ పాఠశాలలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది సంవత్సరాలుపూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను తప్పనిసరిగా బదిలీ చేయాలని వారు కోరారు.

ఆస్పత్రులు తనిఖీ చేసిన పీవో



సీతర్‌పేట న్యూస్‌లీడర్ : సీతంపేట ఐటిడిఎ పరిధిలో గల ప్రభుత్వ ఆసుప త్రులను ఐటీడీఏ పీవో యల్.శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన సీతంపేట సామాజిక ఆసుపత్రి, కుసిమి, దోను బాఈ ధర్మాసుపత్రులును తనిఖీ చేశారు.24గంటలు నిర్వహించిన ఆసు పత్రిలో గిరిజనులు కు సకాలంలో వైద్యం అందించాలని సూచించారు. సీతంపేట సామాజిక ఆసుపత్రిలో అన్నీవార్డులు తనిఖీ చేశారు. ఇంకా సౌకర్యాలు కల్పించాలని సీతంపేట సామాజిక ఆసుపత్రికమిటీ చైర్మన్ బి. ధమయంతి నాయుడు కోరారు. ఎక్సేరే సౌకర్యంకల్పించాలని కోరారు దీ నికి సంబంధించి పీఓ పరిశీలిస్తానన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ శేషు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ సన్నిధిలో నగర ప్రముఖులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని నగరానికి చెందిన ప్రముఖులు ఏపీ ప్రభుత్వ ఛీఫ్ సెక్రెటరీ మన్‌మోహన్‌సింగ్, నగర క్రైమ్ డీసీపీ దామోదర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈప్రముఖలను ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఎస్‌జె మాధవి సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద ఆశీర్వాదం చేసి అమ్మవారి తీర్ధ ప్రసాదలుఅందచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు పాల్గొన్నారు. నాయుడుతోటకు చెందిన భక్తుడు నిత్యాన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయలను ఆలయ ఈవో ఎస్‌జెమాధవి అందచేశారు.

దళితులకు న్యాయం చేయాలి

దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లమాల



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ధ్వంసం చేసి, దళితులుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లమాల అప్పారావు డిమాండ్ చేశారు. మాడుగుల, వీరవెల్లి అగ్రహారం గ్రామంలో కనుమ పండుగలో అగ్రకులాలకు చెందిన కొంత మంది వ్యక్తులు దళితులుపై దాడి చేసిన సంఘటనను నిరసిస్తూ దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ మేరకు బాధితులకు అండగా దళిత సేన నిలుస్తుందని ఆయన వెల్లడించారు. ఈ విషయంపై వి మాడుగుల పోలిసులు స్టేషన్‌లో పెట్టిన అట్రాసిటీ కేసును న్యాయబద్ధంగా అమలు చేసి దోషులను శిక్షించాలని దళిత సేన నేతలు డిమాండ్ చేశారు. తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని పున:నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నక్కెళ్ళ నాగమణి, నగర అధ్యక్షుడు చింతాడ సూర్యం, నగర ప్రధాన కార్యదర్శి పుచ్చా కామేశ్వరరావు, నగర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు రాజాన సర్వసతి, తదితరులు పాల్గొన్నారు.

మీసేవ నిర్వాహకుల సమ్మె


గవిజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాలో 'మీసేవ' కేంద్రాలు మూతపడ్డాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లావ్యాప్తంగా మీసేవ నిర్వాహకులు గురువారం నుంచి సమ్మెకు దిగారు. దీంతో పౌరసేవలకు విఘాతం కలిగింది. జిల్లాలో 470 మీసేవ కేంద్రాలున్నాయి. వీటి ద్వారా రోజుకు 10 వేల నుంచి 15 వేల వరకు లావాదేవీలు వివిధ దరఖాస్తులు, సేవల రూపంలో జరుగుతున్నాయి. 2012లో ప్రభుత్వం మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. విద్యార్థులకు కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలు, రైతులకు వన్‌బీ, అడంగల్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి ఏ సేవలైనా వీటి ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. రైతులకు సంబంధించిన సేవలు, రేషన్‌కార్డులో పేర్లు, చిరునామాలో మార్పులు, జనన ధ్రువపత్రాలు, ఆధార్ నమోదు వంటి సేవలు అందుతున్నాయి. వీటితోపాటు వివిధ బిల్లుల చెల్లింపులూ వీటి ద్వారానే జరుగుతున్నాయి. ఇలా దాదాపు వందకుపైగా ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు సేవలు అందుతున్నాయి. తమను ప్రభుత్వ సేవకులుగా గుర్తించాలని మీసేవ కేంద్రాల నిర్వాహకులు డిమాండు చేస్తున్నారు. దీంతోపాటు.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, మీసేవ కేంద్రాల నిర్వహణ ప్రభుత్వమే భరించాలని, మండలానికో నిబంధన కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని, కేంద్రాలపై అధికారుల వేధింపులు ఉండరాదని వీరి ప్రధాన డిమాండ్లు. విద్యుత్తు బిల్లు 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇవ్వాలి. ఏపీ ఫైబర్‌నెట్ సేవను ఉచితంగా కేంద్రాలకు అందించాలి. ప్రతి లావాదేవీ చెల్లించాల్సిన కమీషను పెంచాలి. కమీషన్ వాటా నిర్ణయించే అధికారం ఈడీఎస్‌కు ఉండాలని డిమాండు చేస్తూ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా కేంద్రాలు తెరుచుకోలేదు. మరోవైపు జిల్లా కేంద్రంలోని ప్రధాన మీసేవ కేంద్రంలో పని చేస్తున్న ఆపరేటర్లూ చాలీచాలని జీతాలతో ఆవేదన చెందుతున్నారు. తామంతా పదేళ్లుగా పని చేస్తున్నామని, ఇప్పటికీ రూ.6,500 వేతనమే ఇస్తున్నారని వాపోతున్నారు.వలసజీవుల ఇక్కట్లు: పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, మీసేవా కేంద్రాల్లో తమతమ ఆధార్‌కార్డులు సవరణ, ఓటరు గుర్తింపుకార్డులు సేకరించుకోవడం, రేషనుకార్డుల్లో పిల్లలను నమోదుచేసుకోవడం వంటి పనులను ఈరోజుల్లోనే చేసుకుంటారు. వరుసగా కార్యాలయాలకు సెలవులు వచ్చిన నేపథ్యంలో కార్యాలయాలు తెరచుకున్న రోజుల్లో ఈపనులను ముగించుకొని తిరిగి పనులకు వెళ్లిపోవాలనుకున్న వారికి నిరాశ మిగిలింది. మీసేవ కేంద్రాలు తెరుచుకోకపోవడంతో వారంతా నిరాశగా వెళ్లిపోయారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్

విశాఖపట్నం
శనివారం 19-1-2019


ఎలగెలగా..!!

ఆయన పారిపోయాడు



ఏదో జరుగుతోంది. ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పై విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన కోడికత్తి కేసు టీడీపీ నేతలకు మెడకు చుట్టు కుంటోందా.?. అందుకే అలెర్ట్ అయిన ఏపీ సర్కారు - చంద్రబాబు హై కోర్టులో ఈ విచార ణను ఎన్ ఐఏకు అప్పగించడం తప్పు అంటూ పిటీషన్ వేసిందా.?. కేంద్ర దర్యాప్తు సంస్థ పేరు చెబితేనే ఇప్పుడు టీడీపీ నేతలు ఎందుకు వణికిపోతున్నారు.? జగన్ పై దాడి కేసులో ఎవరు న్నారు.? పెద్ద తలకాయలు ఉన్నాయా అన్న దానిపై అనుమానాలకు తావిచ్చేలా తాజాగా ఓ సంచలన సంఘటన చోటుచేసు కుంది. ఎన్ ఐఏ విచారణను ఎదుర్కొన్న నిందితుడు శ్రీనివాసరావును ఇప్పటికే విచారిం చిన ఎన్ ఐఏ స్టేట్ మెంట్లను రికార్డు చేసింది. శ్రీనివాసరావు పనిచేస్తున్న రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్ చౌదరిని కూడా ఈ నెల 15 తర్వాత విచారణకు రావాలని ఎన్ ఐఏ అధికారులు నోటీసులు జారీ చేశారు. కానీ ఆయన విచారణకు రాలేదు. ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికి తెలి యడం లేదు. టీడీపీ పెద్దల కనుసన్నల్లోనే ఆయన పరారీలో ఉన్నాడని.. దేశం దాటేశాడనే వాదనలు వినిపిస్తున్నా యి. జగన్‌పై దాడి కేసులో నిందితుడు శ్రీనివాసరావు... ఈయన పనిచే స్తున్న రెస్టారెంట్ ఓనర్ హర్ష వర్ధన్ చౌదరి కీలకమన్న ఆరోపణ లున్నాయి. దాడి చేసిన శ్రీనివాస్‌కు ఆశ్రయం కల్పించింది హర్షవర్ధనే. ఈ నేపథ్యంలోనే హర్షవర్ధన్‌ను ఎన్ ఐఏ విచారిస్తే కీలక విషయాలు బయటపడుతాయి. కానీ ఆయన పారిపోయాడు.

సీఎల్పీ లీడర్స్



కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత పరిస్థితుల్లో సీఎల్పీ లీడర్ పోస్టుకు ఎంత పోటీ ఉందో చెప్పనక్కర్లేదు. ఎవరికి వారు ఆ పదవికి తామే అరులమని చెప్పు కొంటూ ఉన్నారు. గెలిచిన వాళ్లంతా సీఎల్పీ పదవి కావాలని అంటున్నారు. ఆల్మోస్ట్ అందరిలోనూ ఆ ఆశలున్నాయి. ఇలాంటి నేపథ్యంలో సీఎల్పీ లీడర్ గా ఎవరుండాలో తమలో తాము తేల్చుకోలేక ఈ బాధ్యతను రాహుల్ గాంధీకే అప్పగించినట్టుగా కాంగ్రెస్ నేతలు ప్రకటిం చుకున్నారు.మరి రాహుల్ ఎవరిని తేలుస్తాడో చూడాల్సి ఉంది. ఈరోజే అందుకు సంబంధించిన ప్రకటన రావొచ్చని సమాచారం. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్లుభట్టి విక్రమార్కల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే వీరిలో మల్లుకే ఎక్కువ ఛాన్సులున్నాయని అంటున్నారు.అయితే సీఎల్పీ లీడర్ పోస్టు కోసం మిగతా ఆశావహులు మాత్రం అది తమకే దక్కకపోదా అనే భావనతో ఉన్నారు. తను కూడా ఆ పదవి రేసులో ఉన్నట్టుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించు కున్నాడు. అలాగే సబితా ఇంద్రారెడ్డి కూడా ఆ పదవి మీద ఆశతో ఉందట. మరి వీరిలో ఎవరిని అధిష్టానం ఎంపిక చేస్తుందో కాసేపట్లో తేలిపోనుంది.అయితే సీఎల్పీ లీడర్‌గా ఎవరో ఒకరి నియామకం జరిగికా.. దీన్నే అసంతృప్తులు పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు అవకా శంగా మలుచుకోవచ్చు. ఎలాగూ తెరాస గూటికి చేరడానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ప్రముఖులే ఉత్సాహంగా ఉన్నారని వార్తలు వచ్చాయి.సీఎల్పీ అధ్యక్షుడి పేరు ఢిల్లీ నుంచి అనౌన్స్ కాగానే.. హైదరాబాద్ లో కొందరు సర్దుకునే అవకాశాలున్నాయనే మాట కాంగ్రెస్ నుంచినే వినిపిస్తోంది.

నో ఫారిన్ టూర్స్



ఏపీలో పొలిటికల్ హీట్ అటు చంద్రబాబును, ఇటు వైఎస్ జగన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ట్టుగా ఉంది. ఎన్నికలకు ఇంకా కనీసం మూడు నెలలకు పైనే సమయం ఉన్నా.. ఈ నేతలి ద్దరూ ఇక పూర్తికాలాన్ని పార్టీ కార్యకలాపాలకే వాడుకునేలా ఉన్నారు. అందుకోసం వీరు విదేశీ యాత్రలను సైతం రద్దు చేసుకోవడం విశేషం.పాదయాత్రను ముగించు కున్న నేపథ్యంలో కూతురుని చూడటానికి జగన్ లండన్ వెళ్లే ప్లాన్ ఒకటి ఉండింది. ఈ మేరకు వార్తలు వచ్చాయి. పాదయాత్ర ప్రారంభించడానికి ముందు కూడా జగన్ లండన్ లో చదువుతున్న పెద్దకూతురు దగ్గరకు వెళ్లొచ్చారు. ఇప్పుడు మళ్లీ అక్కడకు వెళ్లాలని జగన్ అనుకున్నారట. అయితే జగన్ ముందు చాలా పనులున్నాయి. బస్సుయాత్ర ఒకటి ఉండనే ఉంది. యాభై నియోజకవర్గాల్లో ఆ యాత్రను చేపట్టనున్నారట. మరోవైపు అభ్యర్థుల ఎంపికా గట్రా పనులు ఉండనే ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంలో లండన్ టూర్ ను జగన్ రద్దు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. పార్టీ కార్యకలాపాలకే మిగిలిన సమయాన్ని కేటాయించనున్నట్టుగా సమాచారం.ఇక దావోస్ పర్యటన విషయంలో కేంద్రంతో కొట్లాడాడు చంద్రబాబు నాయుడు. తన మందీ మార్బలాన్ని వేసుకుని దావోస్ వెళ్లాలని చంద్రబాబు అనుకున్నాడు. అయితే అంత మంది ఆ విదేశీ పర్యటనకు ఎందుకు? అన్ని రోజులు ఎందుకు? అని కొంచెం తగ్గిం చుకుమ్మని ఒక సూచన వచ్చింది. దానికి చంద్రబాబు ప్రభుత్వం గయ్యి మంది. తమ విదేశీ పర్యటనకు అడ్డంకి చెబుతారా.. అంటూ తాము అంతేమందిమి వెళ్తామని, అన్నేరోజులు పర్యటన చేస్తామని తేల్చిచెప్పింది చంద్రబాబు ప్రభుత్వం. దీంతో కేంద్రం వెనక్కు తగ్గింది. అయితే ఇప్పుడు చంద్రబాబు దావోస్ పర్యటనను రద్దు చేసుకున్నట్టుగా తెలుస్తోంది.

తెలంగాణా చంద్రుడు చిన్నప్లాన్ వేయలేదు

(ప్రత్యేక ప్రతినిధి)

చంద్రబాబు, కేసీయార్ ఒకటే స్కూలు... అదేనండీ టీడీపీ స్కూలు. ఒకరు తక్కువ కాదు, ఒకరు ఎక్కువ కాదు... ప్రస్తుతానికి ఇద్దరూ సీఎంలే... ఏక్సే ఏక్... చంద్రబాబు బలాలు, బలహీనతల్ని పరిగణన లోకి తీసుకుని, ఏపీ రాజకీయాల సంక్లిష్టతను అర్థం చేసుకున్న కేసీయార్.. ముల్లును ముల్లుతోనే తీయాలనే పాచికలు విసురుతున్నాడు.. కులమే ప్రధానమైన ఏపీ రాజకీయాల్లో కులాన్నే అస్త్రంగా వాడుతున్నాడు కేసీయార్... ఫలిస్తుందా లేదా జానేదేవ్.. ప్రయత్నం మొదలైంది... ఎలా..?

"అవునోయ్, నేను రాజకీయాలు చేయటానికే వచ్చాను ఏపీకి... నేనే కాదు, ఇంకా చాలామంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు రాబోతున్నారు ఏపీకి... దేఖ్తే రహో" అన్నాడు తలసాని శ్రీనివాసయాదవ్... ఎక్కడ..? ఏపీలో పలు మీటింగులు పెట్టి, యాదవ కులస్థుల సమావేశాలు పెట్టి...! తలసాని సమీప బంధువులు సుధాకర్ యాదవ్, యనమల యాదవ్‌లు.ఇక్కడ యాదవ కులస్థుల సమావేశాలు పెడతారట.! ం సుధాకర్ యాదవ్, యనమల యాదవ్ కూడా దీనిపై ఇప్పటికీ స్పందించలేదు... నో కౌంటర్.. మాధవరం కృష్ణారావు వెలమ ప్రాబల్య ప్రాంతాల్లో పర్యటించాడు... ఇవన్నీ దేనికి..? యాంటీ చంద్రబాబు క్యాంపెయిన్..? అబ్బే. దీంతో ఏమొస్తుందీ అంటారా..? అక్కడే ఉంది మెలిక..టీడీపీ బలం బీసీల్లో ఉంది... అర్బన్ మిడిల్ క్లాసులో ఉంది. మాదిగ, బీసీ, కమ్మ తదితర సామాజికవర్గాల్లో ఉంది... కులాల వారీగా అస్త్రాలు విసిరి దాన్ని డైల్యూట్ చేయడం కేసీయార్ వ్యూహం... ఇంకా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు ఏపీలో పర్యటించబోతున్నారు. ముస్లింలలో ప్రచారం కోసం మజ్లిస్ నేతలు రాబోతున్నారు. కాపు, గౌడ, ముదిరాజ్ కులస్థులూ రాబోతున్నారు. అయితే ఈ కులప్రయోగం ఫలిస్తుందా..? ఏమో.. కానీ ఏపీ రాజకీయాలే కులప్రధానమైనవి... అందుకే కేసీయార్ ఈ వ్యూహాన్ని ఎంచుకున్నాడు. తను ఎక్కడా పాల్గొనడు, ప్రచారం చేయడు... అలా చేస్తే చంద్రబాబు సెంటిమెంటును ప్రయోగించి, కేసీయార్ వచ్చేశాడురోయ్, మనల్ని ముంచేస్తాడురోయ్ అంటూ గాయిగాయి చేస్తాడు... మొత్తం మీడియా దాన్ని అందిపుచ్చుకుని మళ్లీ సెంటిమెంటును రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తాయి. తెలంగాణ కులనాయకులు చెబితే ఏపీ కులాలు వింటాయా అనే చర్చను లేవదీస్తాయి. ఈ కులపోరాటాన్ని మరో ఎత్తుకు తీసుకుపోబోతున్నాడు కేసీయార్... ఫలితాలు ఎలా ఉంటాయనేది తరువాత సంగతి...తెర వెనుక ప్రయత్నాలు... డబ్బులు, నైతిక మద్దతు, ప్రభుత్వపరమైన సహకారం అన్నీ జగనకు అందబోతున్నాయి... ఇప్పుడు అర్థమైందా.? ఫెడరల్ ఫ్రంటూ లేదు, తొక్కా లేదు. ప్రత్యేక హోదాకు మద్దతు గట్రా అస్సలే టాపిక్ కాదు... జగనకు సాయపడాలి. బీజేపీ అనుకూల ఫ్రంటులోకి తీసుకురావాలి. కాంగ్రెస్ వ్యతిరేక శక్తులను కూడగట్టడంతో జగనకూ పాత్రధారిని చేయాలి, చంద్రబాబును తొక్కాలి. కాంగ్రెసను ఇంకింత లోతుల్లోకి తొక్కేయాలి... ఇదీ ప్లాన్... సరే, అది ఫలిస్తుందా... చంద్రబాబు ఏం



కౌంటర్లు వేస్తాడు అనేది వేరే విషయం... అదీ తక్కువ కేరక్టర్ ఏమీ కాదుగా... అయితే రాబోయే రోజుల్లో జగన్, మోడీ, కేసీయార్ కలిసి ప్రయోగించే అస్త్రాలు చాలా ఉన్న య్... ఎన్నికల అధికారి సిసోడియా ఔట్.. బహుశా డీజీపీ రాకూర్ కూ ఎసరు పెడతారేమో... ఇప్పటికే బ్రాహ్మణ, వైశ్య తదితర వర్గాలు టీడీపీకి దూరమయ్యాయి. అర్బన్ మిడిల్ క్లాసును టార్గెట్ చేయబోతున్నారు.


అయేషా హత్య కేసు : దూకుడు పెంచిన సీబీఐ

విజయవాడ : సంచలనం సృష్టించిన నర్సింగ్ విద్యార్థిని అయేషా మీరా(19) హత్య కేసు విచారణలో సీబీఐ దూకుడు పెంచింది. శు క్రవారం ఉదయం నుండి సత్యంబాబును సీబీఐ అధికారులు విచారిస్తు న్నారు. సత్యం బాబు కుటుంబ సభ్యుల స్టేట్ మెంట్‌ను సీబీఐ అధికారులు రికార్డ్ చేసుకుంటున్నారు. విజయవాడలోని నందిగామ సమీపంలోని అనగమసాగరం గ్రామంలో సీబీఐ అధికారులు విచారిస్తున్నారు. ఇబ్రహీం పట్నం శ్రీ దుర్గా హాస్టల్ నిర్వాహకులను సైతం సీబీఐ అధికారులు విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే విజయవాడ కోర్టుకు చెందిన ముగ్గురు కోర్టు సిబ్బందిపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేసు డాక్యుమెంట్లు, సాక్ష్యాలు ధ్వంసం అయిన అంశంపై పి.కుమారి, పి. వెంకటకుమార్, వై సుబ్బారెడ్డిలపై కేసు? నమోదు చేశారు. అయేషా మీరా కేసులో అసలు నిందితులను పట్టుకో వటంలో ఏపీ పోలీసులు విఫలమవ్వటంతో హైకోర్టు ఈ కేసును సీబీఐకి బదిలీ చేసిన సంగతి తెలిసిందే.

కుప్పకూలుతున్న సన్‌ఫార్మా షేర్లు

ఢిల్లీ: ఫార్మా దిగ్గజం సన్‌ఫార్మా షేర్లు శుక్రవారం కుదేలవుతున్నాయి. ఈ కంపెనీపై సెబీలో మరో ఫిర్యాదు నమోదైనట్లు వార్తలు వచ్చాయి. దీంతో గురువారం నాటి సెషన్‌లో 5శాతానికి పైగా నష్టపోయిన సన్‌ఫార్మా షేర్లు.. శుక్రవారం కూడా భారీ నష్టాల్లో సాగుతున్నాయి. ఆరంభ ట్రేడింగ్ లో కంపెనీ షేరు విలువ 12శాతానికి పైగా నష్టంతో ఆరేళ్ల కనిష్ఠానికి పడి పోయింది. క్షణాల వ్యవధిలోనే కంపెనీ తన మార్కెట్ విలువలో రూ. 12,400కోట్లకు పైగా కోల్పోయింది. ప్రస్తుతం కాస్త కోలుకున్నప్పటికీ నష్టాల్లోనే ట్రేడ్ అవుతున్నాయి. మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో సన్‌ఫార్మా షేరు విలువ 9.75శాతం నష్టంతో రూ. 385.50గా, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ నిఫ్టీలో 9.57శాతం నష్టపోయి రూ. 385.75గా కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా సన్‌ఫార్మాపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. సన్‌ఫార్మాలో అవకతవకలు జరుగుతు న్నాయని తమకు ఫిర్యాదు అందినట్లు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ గత నెల ధ్రువీకరించింది. ఆ ఫిర్యాదును పరిశీలిస్తున్నట్లు తెలిపింది.

12 సైట్లకు నోటీసులు!




హైదరాబాద్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధి నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోదరి.. జగన్ వదిలిన బాణం షర్మిలపై అనుచిత రీతిలో కథ నాల్ని అల్లిన వైనం.. దానిపై ఆమె తీవ్ర మానసిక వేదనతో హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ నుకలిసి ఫిర్యాదు చేయటం తెలిసిందే. తనపై లేనిపోని కల్పి తాలతో కథనాలు సృష్టించి..

తనను కించపరుస్తున్న తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.షర్మిల ఇచ్చిన ఫిర్యాదుపై హైదరా బాద్ పోలీసులు విచారణ షురూ చేశారు. దర్యాప్తు ముమ్మరం చేసిన తెలంగాణ సైబర్ క్రైం పోలీసులు.. షర్మిలపై దుష్ప్రచారం చేసిన 12 వెబ్ సైట్లను గుర్తించారు. వారి ఐపీ అడ్రస్ వివరాల్ని సేకరిస్తున్నారు.తాజాగా ఆ వెబ్ సైట్ల కు నోటీసులు జారీ చేయనున్నారు. ఐపీ అడ్రస్‌లు పోలీసులకు చేరటానికి మరో రెండు రోజులు పడుతుందని భావిస్తున్నారు.

కాంగ్రెస్‌కు చివరి అధ్యక్షుడు రాహుల్


జైపూర్ : కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు రాహుల్ గాంధీపై రాజస్తాన్ బీజేపీ ఉపాధ్యక్షుడు జ్ఞాన్‌దేవ్ అహుజా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీని.. మొఘల్? చక్రవర్తి ఔరంగజేబుతో పోల్చడమే కాక.. కాంగ్రెస్ సామ్రాజ్యం అతి త్వరలో అంతం కానుందని జోస్యం చెప్పారు. ఔరంగజేబు మొఘల్ సామ్రాజ్యానికి ఆఖరి చక్రవర్తి.. అలానే రాహుల్ గాంధీ కాంగ్రెస్‌కు చివరి అధ్యక్షుడన్నారు. అతి త్వరలోనే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని అభిప్రాయపడ్డారు. 'రాహుల్ గాంధీ తనను తాను హిందువుగా చెప్పుకుంటూ.. జంధ్యం ధరి స్తానని అంటున్నారు. మరి ఆయన చేత జంధ్యం ధరింపజేసిన బ్రాహ్మణు డి పేరు చెప్పగలరా' అంటూ అహుజా ప్రశ్నించారు. త్వరలో రాజస్తాన్‌లో జరగబోయే రామ్‌గఢ్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే అహుజా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఆవులను దొంగతనం చేసే వారిని ఉగ్రవాదులంటూ గతంలో విమర్శించారు.

యుద్ధం చేయకుండానే ప్రాణాలు పోతున్నాయ్..



ముంబై : మన దేశంలో యుద్ధమేమీ జర గడం లేదు.. కానీ సైనికుల మాత్రం ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆరెస్సెస్) చీఫ్ మోహన్ భగవత్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాగ్‌పూర్‌లో జరి గిన ప్రహార్ సమాజ్ జాగృతి సంస్థ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ప్రసంగిస్తూ.. 'మన దేశంలో యుద్ధం జరగనప్పటికీ ఎంతో మంది సైనికులు అసు వులు బాస్తున్నారు. యుద్ధం జరగని క్రమంలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయి. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు పోరాడాలి. ప్రభుత్వం, పోలీసులు, ఆర్మీతో బాటుగా సాధారణ పౌరులు కూడా దేశ భద్రతలో తమ వంతు పాత్ర పోషించాలి. దేశం లో అనుసరిస్తున్న విధానాలు ప్రజలపై ప్రభావం చూపుతాయి. ద్రవ్యోల్బణం పెరిగింది. నిరుద్యో గం పెరిగింది. వీటికి నేనో, మీరో కారణం కానే కాదు. అయినప్పటికీ వీటి ఫలితాన్ని మనం అనుభవించాల్సి వస్తోంది. ఎందుకిలా జరుగు తోందంటే మన పని మనం సరిగ్గా చేయడం లేదు కాబట్టే. అందుకే ఇకపై దేశం కోసం జీవించడం అలవర్చుకోవాలి. అప్పుడే అందరూ బాగుంటారు' అని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు.

మోదీ మామూలోడు కాదు: బిల్ గేట్స్



వాషింగ్టన్: భారత దేశ ప్రధాని మోదీని పొగుడుతూ..చాలామంది దేశాల అధ్యక్షులు ప్రకటినలు చేస్తూనే ఉంటారు. పొగడడం అనేది వారికి అవసరం. కానీ ప్రపంచ కుబరుడైన బిల్ గేట్స్ కి ఏమాత్రం అవసరం లేదు. ఎందుకంటే.. ఆయన చిటికేస్తే చాలామంది దేశాధినేతలు వచ్చి ఆయ న ముందు క్యూ కడతారు. కానీ బిల్గే ట్స్ మాత్రం ఎప్పుడూ రియాలిటీకే ప్రాధాన్యతనిస్తారు. అందుకే.. మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్ని మొదటినుంచి చూస్తున్న ఆయన.. మోదీని ఆకాశానికి ఎత్తేశారు. గురువారంనీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన ట్రాన్స్ ఫార్మింగ్ ఇండియా కార్య క్రమంలో ప్రసంగించారు. ఈసందర్భంగా ఆరోగ్యం - విద్య - పారిశుద్ధ్య రంగాల్లో టెక్నాలజీ వినియో గంపై గేట్స్ మాట్లాడారు.రూ.500 - రూ.1000 నోట్లను రద్దు చేసిన నిర్ణయాన్ని ఆయన స్వాగతిం చారు. దీనివల్ల నల్లధనం నుంచి దేశాన్ని రక్షించడం సులువు అవుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. అలాగే.. టెక్నాలజీ విషయంలో భారత్ అనుసరిస్తున్న విధానాలు అద్భుతంగా ఉన్నాయని.. ఇప్పటివరకు ఏ దేశం ఈ విధంగా చేయలేదని అన్నారు. అన్నిటికి మించిస్వచ్ఛతా హీ సేవ అంటూ మహాత్ముడిస్ఫూర్తితో మోదీ ప్రవేశపెట్టిన 'స్వచ్ఛభారత్' కార్యక్రమం ద్వారా దేశంలోపారిశుద్ధ్యం మెరుగుపడిందని బిల్ గేట్స్ కీర్తించారు. ఎన్నికల వేళ బిల్ గేట్స్ లాంటి నుంచి ఇలాంటి ప్రశంసలు రావడం మోదీ ప్రభుత్వానికి బాగా ఉపయోగపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

స్పీకర్‌గా పోచారం ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ శు క్రవారం సభలో అధికారి కంగా ప్రకటించారు. ఆ వెంటనే పోచారం స్పీకర్‌గా బాధ్య తలు చేపట్టారు. పోచారంకు అభినం దనలు తెలిపిన సీఎం కేసీఆర్, కాం గ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, ఈటల రాజేందర్‌లు.. ఆయనను స్పీకర్ స్థానం వరకు తీసుకుని వెళ్లారు. స్పీకర్ ఏకగ్రీవ ఎన్ని కకు సహకరించిన వారందరికి కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, గురు వారం స్పీకర్ పదవికి పోచారం ఒక్కరే నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించాలని కేసీఆర్ చేసిన విజ్ఞప్తికి ప్రతిపక్ష పార్టీలు అంగీకరించాయి.


లక్ష్మీపుత్రుడని పిలుస్తాను..

పోచారం స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన అనం తరం సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. 'స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసిన ప్రతిపక్షాలకు కృతజ్ఞతలు. పోచారం అనేక మెట్లు అధిగమిస్తూ ఆరు సార్లు శాసనసభకు ఎన్నిక య్యారు. పలు మంత్రి పదవులు చేపట్టారు. పోచారం వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నకాలంలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది. ఆయన వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే రైతు బంధు పథకం ప్రారం భమైంది. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి కూడా ప్రశంసించింది. పోచారం కాలుమోపిన వేళా విశేషం బాగుంది.. కాబట్టే వ్యవసాయంలో అద్భుత ఫలితాలు వచ్చాయి. శ్రీని వాస్‌రెడ్డి తనకు పెద్ద అన్న లాంటి వాడని, ఆయనను లక్ష్మీపుత్రుడని పిలుస్తాన'ని కేసీఆర్ తెలిపారు.

విశ్వాస పరీక్షలో నెగ్గిన గ్రీస్ ప్రభుత్వం


ఏథెన్స్ : గ్రీక్ ప్రధాని అలెక్సిస్ సిప్రాస్ బుధవారం గ్రీక్ పార్లమెంట్‌లో విశ్వాస పరీక్షలో విజయం సాధిం చారు. మెసిడోనియా పేరు మార్పుకు సంబంధించిన ఒప్పందాన్ని ధృవీకరించేందుకు అవసరమైన కీలకమైన ఓటింగ్ త్వరలో జరగనుంది. మొత్తంగా 300మంది సభ్యులు గల పార్లమెంట్‌లో 151మంది ఎంపీలు ప్రభు త్వానికి మద్దతుగా ఓటు వేయగా, 148మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఒకరు గైర్హాజరయ్యారు. పొరుగున గల పూర్వపు యుగోస్లావ్ రిపబ్లిక్ మెసి డోనియా పేరుకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరిం చేందుకు గతేడాది కుదిరిన ఈ ఒప్పందాన్ని పాలక సంకీర్ణంలోని జూనియర్ భాగస్వామి తీవ్రంగా వ్యతిరే కిస్తూ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిం చుకున్నారు. దాంతో సిప్రాస్ ఆదివారం విశ్వాస పరీక్ష నిర్వహణకు పిలుపిచ్చారు. దేశ సుస్థిరత, విశ్వసనీయత పునరుద్ధ రణకు ఈ విశ్వాస ఓటు ఎంతో కీలకమని ఓటింగ్ జరగడానికి ముందుగా చేసిన ప్రసంగంలో ఆయన పేర్కొన్నారు. మైనారిటీలో పడినందున వెంటనే పదవి నుండి వైదొలగి, సత్వర ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్లు వెలువడుతున్న నేపథ్యంలో సిప్రాస్ మాట్లా డుతూ, మొత్తంగా యూరప్ వ్యాప్తంగా 13 మైనారిటీ ప్రభుత్వాలు వున్నాయని చెప్పారు.

హీరోయిన్‌తో స్టెప్పులేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ



కోల్‌కతా : బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్‌తో కలిసి తృణమూ ల్ కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి సగుతా రాయ్ స్టెప్పులేసిన వీడియో నెటిజన్లను ఆకర్షిస్తోంది. కోల్‌కతాలో గురువారం పార్టీ నిర్వహించిన ఓ కార్యక్రమానికి రవీనా టాండన్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ క్రమంలో వేదికపై ఉన్న సగుతా రాయ్‌ను తనతో కలిసి డాన్స్ చేయాల్సిందిగా కోరారు. 1994లో విడుదలైన తన హిట్ మూవీ 'మోహ్రా'లోని 'తూ చీజ్ బడీ హై మస్త్' పాటకు ఎంపీతో కలిసి రవీనా కాలు కదిపారు. ఈ సందర్భంగా వేదికపై ఉన్న ఇతర నాయకులను కూడా సగుతా రాయ్‌తో కలిసి స్టెప్పులేయా లంటూ రవీనా ఆహ్వానించారు. డెబ్బై ఏళ్ల వయస్సులోనూ ఇంత జోష్‌గా ఉండే వ్యక్తిని తానెప్పుడూ చూడలేదని, సగుతా రాయ్ నిజంగా చాలా స్పోర్టివ్ పర్సన్ అని రవీనా ప్రశంసించారు. కాగా పశ్చిమ బెంగాల్‌లోని డుమ్ డుమ్ నియోజక వర్గానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న సగుతా రాయ్ మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో పట్టణాభివృద్ధి శాఖగా మంత్రిగా పనిచేశారు.

ఎన్టీఆర్ ఘాట్‌ను కూడా పట్టించుకోవడం లేదు



హైదరాబాద్ : ఎన్టీఆర్‌ను చంపిన వాళ్లు యథే చ్ఛగా తిరుగుతున్నా రంటూ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ 23వ వర్ధంతి సంద ర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. అనంతరం లక్ష్మీపార్వతి మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ ఎప్పటికి తెలుగు వారి గుండెల్లో ఆరాధ్యుడే అని కొనియాడారు. కానీ తన గుండెల్లో మంట చల్లార లేదని.. కళ్లలో నీరు ఇంకా ఇంకలేదని ఆవేదనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఆత్మ శాంతించలేదని.. ఆయన ఆత్మ ఘోషిస్తుందని వాపోయారు. ఎన్టీఆర్ మహిళలను ఎంతో గౌరవించేవారని.. కానీ నేటి టీడీపీ నేతలు మహిళల పట్ల చాలా అమానవీయంగా ప్రవర్తి స్తున్నారని ఆరోపించారు. ఎన్టీఆర్ ఘాట్‌ను కూడా సరిగా పట్టించుకోవడం లేదని.. పెచ్చులూడుతున్నా యని తెలిపారు. ఇది ఎన్టీఆర్‌కు అవమానం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయాన్ని గమనించి ఘాట్‌కు మరమ్మతులు చేయించాలని కోరారు.

అమెరికాతో చర్చలకు ఉ.కొరియా ప్రతినిధి బృందం

వాషింగ్టన్: ఉ.కొరియా నేత కిమ్‌యోంగ్ చోల్ నేతృత్వంలోని అణుచర్చల ప్రతినిధి బృందం అమె రికాతో చర్చల నిమిత్తం గురువారం ఇక్కడికి చేరుకు న్నది. చోల్ ఇక్కడ విదేశాంగ మంత్రి మైక్ పాంపియో, ఉ.కొరియాకు అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ బిగన్‌తో శుక్రవారం భేటీ అవుతారని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికన్ మీడియా తన వార్తా కథనాల లో వెల్లడించింది. అయితే ఆయన వైట్‌హౌస్‌ను సంద ర్శించేదీ లేనిదీ వెల్లడించలేదు. ఉ.కొరియా ప్రతినిధి బృందం అమెరికా అధికారులతో ఈ వారాంతంలో భేటీ అవుతుందని అమెరికా ప్రభుత్వ వర్గాలు తెలి పాయి. అయితే ఇందుకు సంబంధించిన వివరాలేవీ ప్రకటించకపోవటం విశేషం. 'అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధ్యక్షుడు ట్రంప్, ఉ.కొరియా ఛైర్మన్ కిమ్‌జోంగ్ ఉన్‌ల మధ్య సత్సం బంధాలు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య తరచు చర్చలు కొనసాగుతాయి' అని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు వివరించారు. నిర్దేశిత లక్ష్య సాధనలో ముం దుకు సాగుతున్నామని, కొరియా ద్వీపకల్పంలో పూర్తి స్థాయి అణు నిరాయుధీకరణను సాధిస్తామని ఆయన చెప్పారు.

ఉ.కొరియా ఛైర్మన్ కిమ్ జోంగ్ ఉన్‌తో మలి భేటీ కోసం అధ్యక్షుడు ట్రంప్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, ఇందుకు సంబంధించిన తేదీ, వేదిక ఇంకా నిర్ణయించాల్సివుందని అన్నారు. ఉ.కొరియా ప్రతినిధి బృందం అమెరికన్ అధికారులతో వాషిం గ్టన్‌లో జరుపనున్న భేటీలో ఈ అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.

రామస్వామి తీర్థంలో భోగవతం భళారే


మాట్లాడుతున్న ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ పైడారావు


కళాకారుడు సూర్యనారాయణ

అనకాపల్లి, న్యూస్‌లీడర్ : పట్టణంలోని గవరపాలెం శ్రీచినరామస్వామి దేవాలయం వద్ద రామస్వామి తీర్థం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తాడుపెద్దు సేవ, భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి దేవాలయంలో భోగవతం కార్యక్రమం దేవాలయ ధర్మకర్త విల్లూరి జోగినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భోగవతం, నర్సింగబిల్లి వాస్తవ్యులు యర్రా సింహాచలం కుమారుడు సూర్యనారాయణ బృందంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ విల్లూరి పైడారావు మాట్లాడుతూ చినరామా దేవాలయంలో మా తండ్రిగారు విల్లూరు మహాలక్ష్మినాయుడు ప్రతి రామస్వామి తీర్థానికి భోగవతం పెట్టేవారని, అదే ఆనవాయితీని ఇప్పటికీ కొనసాగిస్తున్నామని చెప్పారు. భాగవతులు ఇప్పటి వరకూ 3000లు ప్రోగ్రామ్‌లు వరకు ఇచ్చారని, ఈ కళను ప్రభుత్వం ప్రోత్సహించా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విల్లూరి మహాలక్ష్మి నాయుడు, రామచంద్రరావు, పొలిమేర తాత, కర్రి రాజు, పిల్లా రామ అప్పారావు, కొయిలాడ మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పితాశ్రీ 50వ అవ్యక్త స్మృతి దివస్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పితాశ్రీ బ్రహ్మ బాబా యొక్క 50వ అవ్యక్త స్మృతి దివస్, సమర్ధ దివస్‌ను హెచ్‌బి కాలనీ బ్రాంచ్, రాజయోగ ధ్యానకేంద్రం సీతమ్మధార లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మీ ముహూర్తంలో అఖండ జ్యోతిని వెలిగించి మౌనంపాటించారు. ఉదయం 7గంటల సమయంలో బ్రహ్మాబాబా ప్రవచనం చేశారు. మహా వీకీలు ఆ పుణ్యతిధిలో భాగంగా 12గంటలకు భోగ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సోదరులు సోదరీమణులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.



భలే..భలే బెలూన్ ఫెస్టివల్



సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఆంధ్ర ఊటి అరకులో పర్యాటకరంగ అభివృద్ధిలో భాగంగా విదేశాలకు చెందిన రకరకాల బెలూన్‌లను విహంగ విహారం ఆహ్లాదకర వాతావరణంలో అంగరంగ వైభవంగా జరుపుకుంది. ఈ బెలూన్స్‌లో ప్రయాణించడానికి పర్యాటకులు పోటీపడుతున్నారు. అలాగే చూడటానికి కూడా పెద్ద సంఖ్యలో వీక్షకులు వస్తున్నారు.
-న్యూస్ లీడర్, అరకులోయ

స్టీల్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాద దృశ్యాలు



టీబీ హాస్పిటల్‌లో నూతన పరికరాలు ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పెదవాల్తేరులోని ప్రభుత్వ ఛాతీ, అంటువ్యాధుల ఆసుపత్రిలోని హిమటాలజీ ఎనలైజర్- రక్త పరీక్షల పరికరాలను నగరపార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపి నిధుల ద్వారా ఐదులక్షల రూపాయలు విడుదలచేశామని తెలిపారు. పూర్వం రక్తపరీక్షల నిమిత్తం ఇక్కడి రోగులు కెజిహెచ్‌కు వెళ్లేవారని నేడు 15 నిమిషాల్లో 18 రకాల పరీక్షల రిజల్ట్స్ వస్తాయన్నారు.ప్రభుత్వాసుపత్రుల్లో అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటివరకు ఎంపి ఎల్‌ఎడిఎస్ నుంచి సుమారు 23కోట్ల రూపాయలు శాంక్షన్ అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఛాతీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ ఛైర్మన్ ఆర్ రవికుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ నూకరాజు, డాక్టర్ పాత్రుడు, డాక్టర్ రజనీ కాంత్,నర్సింగ్ సూపరింటెండెంట్, రామచంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహేష్‌కు మరే ఆలోచన లేదట



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం తన 25వ చిత్రాన్ని వంశీ పైడిపల్లి దర్శకత్వంలో చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సమ్మర్ లో మహేష్ 25వ సినిమా మహర్షి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న మహర్షి చిత్రం ఫిబ్రవరి చివరి వరకు షూటింగ్ పూర్తి అయ్యే అవకాశం కనిపిస్తోంది. మహర్షి చిత్రం పూర్తి అయిన తర్వాత మహేష్ సుకుమార్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. మహేష్ 26వ సినిమా గురించి చాలా రోజుల క్రితమే క్లారిటీ వచ్చింది. అయితే మధ్యలో సుకుమార్ కథ రెడీ చేయలేదని - మహేష్ మరో దర్శకుడితో తన 26 సినిమాను ప్లాన్ చేస్తున్నట్లుగా పుకార్లు షికార్లు చేశాయి.కొన్ని వారాల క్రితం మహేష్ కూడా సందీప్ వంగతో పాటు - ఇంకా కొందరి కథలను కూడా విన్నాడు. దాంతో సుకుమార్ ను మహేష్ పక్కకు పెట్టాడా అనే అనుమానాలు కొందరిలో వ్యక్తం అయ్యాయి. కాని మహేష్ 26వ సినిమా మొదటి నుండి అనుకుంటున్నట్లుగా సుకుమార్ దర్శకత్వంలోనే ఉండబోతుందని క్లారిటీ వచ్చేసింది. సుకుమార్ వినిపించిన రెండు కథల్లో ఒకదానికి మహేష్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతుంది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే మార్చి లేదా ఏప్రిల్ లో సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉందని సినీ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం సుకుమార్ తన టీంతో మహేష్ బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్లుగా - మహేష్ ఇమేజ్ కు తగ్గట్లుగా స్క్రిప్ట్ ను రెడీ చేస్తున్నాడు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ తీయబోతున్న సినిమా అవ్వడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉంటుందేమో చూడాలి. మహేష్ బాబు - సుకుమార్ ల కాంబినేషన్ లో గతంలో వచ్చిన మూవీ నిరాశ పర్చింది. అందుకే ఈ సినిమాపై డబుల్ ఇంట్రెస్ట్ పెడుతున్నట్లుగా అనిపిస్తుంది.

నాగఅశ్విన్ మరో ప్రయోగం



ప్రతిభతో ఒక్కో మెట్టు ఎక్కొచ్చని నిరూపిస్తున్నాడు నాగ్ అశ్విన్. దర్శకుడిగా తొలి సినిమాతోనే తనదైన ముద్ర వేశాడు. అటుపై రెండవ సినిమా మహానటితో విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించి దర్శకుడిగా తిరుగులేని గుర్తింపును సొంతం చేసుకున్నారు నాగ్ అశ్విన్. ప్రతి విషయాన్ని లోతుగా ఆలోచించే ఆయన మహానటి తరువాత మరో చిత్రాన్ని ఇంత వరకు ప్రకటించలేదు. ప్రస్తుతం రిలాక్స్ మోడ్లో వున్న ఆయనకు కన్ను ఓ క్రౌడ్ ఫిండింగ్ సినిమాపై పడింది. వెంటనే ఆ సినిమాకి సాయం కోసం నిధి సేకరణకు రెడీ అవ్వడం హాట్ టాపిక్. కొత్త దర్శకుడు విద్యాధర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వినూత్నమైన కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ క్రౌడ్ ఫండింగ్ చిత్రాన్ని గామీ అనే పేరుతో నిర్మిస్తున్నారు. సినిమాకు సంబంధంచిన ఎవ్రీ డీటైలింగ్ చూసి ఆశ్చర్యపోయిన నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ముందుకొచ్చారు. అక్టోబర్ లో ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఈ చిత్రానికి సంబంధించిన ఓ వీడియోను ట్విట్టర్ ద్వారా పంచుకున్న నాగ్ అశ్విన్ ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. ఆగస్టులో ఓ వీడియో చూశాను. ఇలాంటి వీడియోస్ ని సాధారణంగా మనం హాలీవుడ్లో చూస్తుంటాం. ఇండియన్ ఫిల్మ్స్‌లో పిచ్ వీడియోను చూసి ఆశ్చర్యపోయాను. వెంటనే ఆ చిత్ర బృందానికి మెసేజ్ చేశాను. ఈ చిత్రాన్ని కార్తీక్ నిర్మిస్తున్నారు. ఈ టీమ్ వర్క్ చూశాక తెలుగులో ఇదొక కొత్త ప్రయోగం అవుతుందని నమ్ముతున్నాను అంటూ తన సపోర్ట్ ని నాగ్ అశ్విన్ తెలియజేయడం సోషల్ మీడియాలో ఆసక్తికరంగా మారింది. క్రౌడ్ ఫిండింగ్ విధానంలోనే సంచలనం సృష్టించనున్న గామి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మార్పులకు శ్రీకారం చుడుతుందో చూడాలి. ఇదే తరహాలో ఇదివరకూ పలు చిత్రాలు రిలీజైన సంగతి తెలిసిందే.

విమర్శలకు వివరణ



కారులో నుంచి తాను దిగుతున్న ఫోటోను పోస్టు చేస్తూ, చీప్ కామెంట్ చేసిన ఓ నెటిజన్ కు ఘాటు సమాధానం ఇచ్చి, నెటిజన్ల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్, మరింతగా వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించింది. "కారులో సెషన్ అనంతరం ఆమె తన ప్యాంట్ వేసుకోవడం మరచిపోయింది" అని ఓ యువకుడు రకుల్ ను ఉద్దేశించి కామెంట్ చేయగా, అతని తల్లిని టార్గెట్ చేసి రకుల్ కొన్ని వ్యాఖ్యలు చేసింది. దీనిపై విమర్శలు రాగా, తాను సమాధానంగా ఇచ్చిన ట్వీట్ దీనికి కాదని, అంతకుముందు ఎంతో అసభ్యంగా తనపై కొన్ని వ్యాఖ్యలు చేశాడని, అది చూసి మాట్లాడాలని చెబుతూ, దాని స్క్రీన్ షాట్ ను పోస్ట్ చేసింది. ఎంతో అసభ్యంగా అతను మాట్లాడాడని, అందుకే తాను అలా స్పందించానని, అతను ఏమన్నాడో తెలుసుకుని విమర్శిస్తున్నవారు స్పందించాలని కోరింది. ఆపై అతను ఆ ట్వీట్ ను తీసేశాడని చెప్పింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**